www.trinetnews.com

# ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 76 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు సోమవారం అక్టోబర్ 19, 2026 పేజీలు:12 వెల.10/-

## JEE Advanced లో మార్పులు..

**మూడో ప్రయత్నంకు అవకాశం ఉంటుందా?**

ఐఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష విధానంలో రానున్న సంవత్సరాల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న పరీక్ష విధానం తక్షణ భవిష్యత్తులో మారకపోయినా, వచ్చే కొన్నేళ్లలో సమగ్ర సంస్కరణలు చేపట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఐఐటీ కాన్పూర్ డైరెక్టర్ మనీంద్ర అగర్వాల్ వెల్లడించారు. ఈ పరీక్ష కోచింగ్‌పై అధికంగా ఆధారపడుతోందని, ఆ పరిస్థితిని మార్చాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మార్పులు వెంటనే ఉండకపోవచ్చని, అయితే రాబోయే కొన్నేళ్లలో పరీక్ష విధానాన్ని పునర్వ్యవస్థీకరించే అవకాశం ఉందని తెలిపారు.

2లో



# తెలంగాణలో ఘనంగా
## సద్దుల బతుకమ్మ సంబురాలు

- రాష్ట్రవ్యాప్తంగా అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు
- ట్యాంక్‌బండ్‌పై అట్టహాసంగా మహా బతుకమ్మ ర్యాలీ
- 700 మంది కళాకారులు, 600 మందికిపైగా మహిళల పాల్గొనడం
- వేడుకల్లో మంత్రులు జూపల్లి, సీతక్క హాజరు
- విజయ్ దేవరకొండ--రష్మిక దంపతుల సందడి
- ఆకట్టుకున్న ఫైర్‌వర్క్స్, లేజర్ షో
- మెదక్, వరంగల్ సహా పలు జిల్లాల్లో ఉత్సాహంగా సంబురాలు



హైదరాబాద్:
తెలంగాణ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబురాలు ఘనంగా సాగుతున్నాయి. హైదరాబాద్‌లో ట్యాంక్‌బండ్‌పై భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ట్యాంక్‌బండ్ అమరవీరుల స్మారకం నుంచి మహా బతుకమ్మ ర్యాలీ నిర్వహించారు. 700 మంది కళాకారులు, 600 మందికిపైగా మహిళలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ట్యాంక్ బండ్‌పై ఆటపాటలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, సినీనటుడు విజయ్ దేవరకొండ-రష్మిక దంపతులు పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ వేడుకల్లో ఫైర్‌వర్క్స్, లేజర్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

మెదక్, ఆదిలాబాద్, జనగామ, నిజామాబాద్, వరంగల్ తదితర చోట్ల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తీరొక్క పూలతో ఊరూవాడా పూలవనంగా మారింది. బతుకమ్మల చుట్టూ మహిళలు, యువతులు, చిన్నారులు ఆడిపాడారు.



2లో

# ‘ఓటు చోరీ’కి మూల్యం చెల్లిస్తారు

- సీఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు
- మోదీ, అమిత్ షా మద్దతుతోనే ఓటు చోరీ: రాహుల్
- గోవాలో కాంగ్రెస్ ర్యాలీ.. రెండు కిలోమీటర్ల పాదయాత్ర
- విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ప్రయోగించడంపై విమర్శలు
- డబ్బు, అధికారం లేనివారిని విద్యకు దూరం చేస్తున్నారు
- దేశ విద్యా వ్యవస్థపై రాహుల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సీఈసీ ఓటు చోరీకి పాల్పడ్డారనే విషయం యావత్ ప్రపంచానికి తెలుసునని, ఆయనకు అమిత్ షా, ప్రధాని మోదీ మద్దతుగా నిలిచారని ఆరోపించారు. ఇందుకు వాళ్లు తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు.

గోవాలో రాష్ట్ర కాంగ్రెస్ నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న రాహుల్.. నేతలు, కార్యకర్తలతో కలిసి రెండు కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అనంతరం మాట్లాడుతూ.. గతంలో మనకు ప్రపంచస్థాయి విద్యా వ్యవస్థ ఉండేదని, కానీ.. ఇప్పుడు మాత్రం నిరసనలు చేస్తున్న విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఉపయోగిస్తున్నారని విమర్శించారు.

**ఇది విద్యా వ్యవస్థ కాదు!**

దేశంలో విద్యా వ్యవస్థ దారుణంగా తయారయ్యిందని కాంగ్రెస్ నేత విమర్శించారు. డబ్బు, అధికారం లేకుంటే.. లేదా.. ఇంగ్లిష్ రాకపోతే ఈ వ్యవస్థ ఏ మాత్రం ఆలోచించకుండా మిమ్మల్ని బయటకు నెట్టేస్తుందన్నారు.




## కారు ఢీ కొని అన్నాచెల్లెళ్ల మృతి

**హయత్‌నగర్:**
స్కూటీపై వెళ్తున్న అన్నాచెల్లెళ్లను కారు ఢీ కొనడంతో వారిద్దరూ మృత్యువాత పడ్డారు. మరో చిన్నారికి గాయాలయ్యాయి. ఈ ఘటన హైదరాబాద్ నగర శివారులోని పెద్ద అంబర్‌పేట వద్ద చోటు చేసుకుంది. పెద్ద అంబర్‌పేటకు చెందిన నవీన్.. శంషాబాద్‌లో ఉంటున్న తన చెల్లి రేఖను దసరా పండగ కోసం ఇంటికి తీసుకొస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బస్సుల నిర్వహణలో లోటుపాట్లు లేవు

- హరీశ్ రావు ఆరోపణల్లో వాస్తవం లేదు: టీజీఎస్ఆర్టీసీ
- దసరాకు 7,000 అదనపు బస్సులు ఏర్పాటు
- అదనపు సర్వీసుల్లో 97% విజయవంతంగా నిర్వహణ
- టికెట్ ధరల నిర్ణయం నిబంధనల ప్రకారమే

2లో

## పండుగ వేళ ఆర్టీసీ
# ఛార్జీల బాదుడు!

- టికెట్ ధరలు పెంచి పండుగ సంబురం లేకుండా చేశారు: హరీశ్‌రావు
- రెగ్యులర్ బస్సులు తగ్గించి.. స్పెషల్ పేరుతో దోపిడీ
- జేబీఎస్--కరీంనగర్ టికెట్ రూ.230 నుంచి రూ.400కు పెంపు
- మహబూబ్‌నగర్--ఎంజీబీఎస్ ఛార్జీ రూ.220 నుంచి రూ.290 పైనే
- మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో ఐదుసార్లు ఛార్జీల పెంపు
- పండుగల పేరుతో ప్రజలపై అదనపు భారం: హరీశ్‌రావు

హైదరాబాద్:
తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ టికెట్ ధరలను పెంచి ప్రజలకు పండుగ సంబురం లేకుండా చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. రెగ్యులర్ బస్సులు తగ్గించి, స్పెషల్ బస్సుల పేరుతో ప్రయాణికుల జేబులకు చిల్లులు పెట్టడం దారుణమన్నారు. ఈ మేరకు హరీశ్‌రావు ‘ఎక్స్’లో పోస్ట్ చేశారు.



2లో

## ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల జీతాల కోత అన్యాయం: కవిత

- జీవో 1195తో కొందరి జీతాల్లో రూ.4--5 వేల కోత: కవిత
- రాష్ట్రవ్యాప్తంగా 17 వేల మంది ఉద్యోగుల సమస్యలపై ఆందోళన
- వేతనాలు పెంచి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి
- ఏటా 5% వేతన పెంపు నిబంధన అమలు చేయాలి
- సీఎం రేవంత్ వెంటనే స్పందించాలని డిమాండ్
- సమస్యలు పరిష్కరించకపోతే ప్రజా ఉద్యమం చేపడతాం: కవిత



2లో..



2లో..

## నీటి వృథాపై జలమండలి కొరడా!

- ఫోర్ ఫాదర్స్ పబ్‌కు రూ.20 వేల జరిమానా
- తాగునీటి కనెక్షన్ కట్.. ట్యాంకర్ల సరఫరా నిలిపివేత
- జూబ్లీహిల్స్‌లో తనిఖీలతో నీటి దుర్వినియోగం గుర్తింపు
- నీటి వృథా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ఫిర్యాదులకు వాట్సాప్: 99499 30003
- కస్టమర్ కేర్ నంబర్: 155313
- ఫొటోలు, వీడియోలతో ఫిర్యాదు చేయాలని సూచన




2లో

# ఎల్‌నినో వేళ నీరు, విద్యుత్ పొదుపు చేయండి

- నీరు, కరెంటును పొదుపుగా వాడండి
- ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలి: వివేక్
- ప్రకృతి విపత్తులపైనా ప్రతిపక్షాల రాజకీయాలా?
- మేడిగడ్డ నిర్మాణంలో నాణ్యత లోపాలున్నాయని విమర్శ
- కేసీఆర్ కుటుంబ ఆస్తులపై వివేక్ ప్రశ్నలు
- ఫామ్‌హౌస్‌కు ప్రజాధనంతో నీళ్లు మళ్లించారని ఆరోపణ
- బాల్క సుమన్ ఆస్తులపైనా మంత్రి విమర్శలు

ఎల్ నినో కాలంలో ప్రతి ఒక్కరు నీటిని, కరెంటును పొదుపుగా వాడాలని అన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. ఆదివారం ( అక్టోబర్ 18 ) మంత్రి వివేక్ నివాసంలో మందమర్రి పట్టాన కాంగ్రెస్ పార్టీ బీఎల్ఓలతో సమావేశం నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్ నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఇబ్బందులు తప్పవని... ప్రతి ఒక్కరు త్రాగు, సాగునీరుతో పాటు విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలని అన్నారు మంత్రి వివేక్.
ప్రకృతి విధ్వంసాలను కూడా ప్రతిపక్షాలు రాజకీయాలు చేయడం విడ్డూరమని అన్నారు.

# హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ కంపెనీలో అగ్నిప్రమాదం

హైదరాబాద్:
మాదాపూర్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీలో అగ్ని ప్రమాదం జరిగింది. స్థానిక యూనిస్ట్రింగ్ టెక్ సొల్యూషన్‌లో మంటలు చెలరేగాయి. యాంటీ డ్రోన్ సిస్టమ్స్ తయారీకి సంబంధించిన గోదాములో మంటలు చెలరేగడంతో భయాందోళనకు గురైన కంపెనీ ఉద్యోగులు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.



## నెంబర్ ప్లేట్ స్థానంలో ‘ఘోస్ట్’ కారుతో పోలీసులపైకే!

హైదరాబాద్:
వాహన తనిఖీలు నిర్వహిస్తున్న అత్తాపూర్ పోలీసుల పైకి నెంబర్ ప్లేట్ లేని కారులో దూసుకువచ్చిన యువకుడిని అత్తాపూర్ పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరపరిచారు.




మిగతాది 2లో

# బస్సుల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేవు: టీజీఎస్ఆర్టీసీ

మొదటిపేజీ తరువాయి

మాజీ మంత్రి హరీశ్ రావు సోషల్ మీడియా వేదికగా టీజీఎస్ఆర్టీసీ పై చేసిన ఆరోపణలకు యాజమాన్యం స్పష్టత ఇచ్చింది. పండుగల సమయంలో బస్సు టికెట్ల ధరల పెంపు, ప్రత్యేక బస్సుల రద్దుకు సంబంధించి హరీశ్ రావు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని సంస్థ స్పష్టం చేస్తోంది. పండుగల సమయాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా టికెట్ ధరల నియంత్రణ, నిర్ణయాలు 2003వ సంవత్సరానికి చెందిన GO ఆధారంగా, నిబంధనల ప్రకారం జరుగుతున్నాయని సంస్థ తెలిపింది. సంస్థలో ఎలాంటి అదనపు భారం మోపకుండా నిబంధనలకు లోబడే నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వివరించింది.

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "మహాలక్ష్మి" ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోందని, ఆడపడుచులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది. అదే విధంగా, దసరా పండుగ వేళ బస్సు సర్వీసులను తగ్గించలేదని తెలిపింది.

ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా పండుగవేళ ఊర్లకెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా ఈసారి ప్రత్యేకంగా 7,000 అదనపు బస్సులను ఏర్పాటు చేశామని, ఈ నెల 10వ తేదీ నుండి ఇప్పటివరకు కేటాయించిన అదనపు బస్సుల్లో 97 శాతం సర్వీసులను విజయవంతంగా నడిపించి ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చామని తెలిపింది. అదేవిధంగా సంస్థ ఉన్నతాధికారులు నిరంతరం సమీక్షలు చేస్తూ ప్రయాణికులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూస్తున్నారు. ?ప్రజలకు మెరుగైన, నాణ్యమైన రవాణా సేవలు అందించడమే లక్ష్యంగా టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిరంతరం శ్రమిస్తోందని తెలిపింది.

### పండుగ వేళ ఆర్టీసీ

# ఛార్జీల బాదుడు!

మొదటిపేజీ తరువాయి

జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు టికెట్ ధర రూ.230 ఉంటే ఏకంగా రూ.400కు పెంచారన్నారు. మహబూబ్‌నగర్ నుంచి ఎంజీబీఎస్‌కు రూ.220 ఉంటే.. ఇప్పుడు రూ.290కి పైగా వసూలు చేస్తున్నారన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని రూట్లలో టికెట్ ఛార్జీలు డబుల్ చేసి జేబులు గుల్ల చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకుండా, రెగ్యులర్ గా నడిచే బస్సులకే పండుగ స్పెషల్ బోర్డులు తగిలించి దోపిడీ చేస్తున్నారన్నారు. ఇప్పటికే మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో ఆర్టీసీ టికెట్ ఛార్జీలను 5 సార్లు పెంచారని.. ఇప్పుడు పండుగల పేరుతో డబుల్ ఛార్జీలు వసూలు చేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు.

## 'ఓటు చోరీ'కి మూల్యం చెల్లిస్తారు

మొదటిపేజీ తరువాయి

దీన్ని విద్యా వ్యవస్థగా పిలవలేమన్నారు. లక్షలాది మంది దేశ యువతను వ్యవస్థకు దూరంగా ఉంచేందుకు రూపొందించిన 'బహిష్కరణ వ్యవస్థ' అని విమర్శించారు. కొంత మంది విద్యార్థులతో జరిపిన సంభాషణ వీడియోను ఇన్‌స్టాలో షేర్ చేసిన రాహుల్ ఈ విధంగా స్పందించారు.

# నెంబర్ ప్లేట్ స్థానంలో 'ఘోస్ట్' కారుతో పోలీసులపైకే!

మొదటిపేజీ తరువాయి

న్యాయమూర్తి యువకుడికి జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించారు.ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపిన మేరకు.. గురువారం అర్ధరాత్రి పిల్లర్ నంబర్ 133 వద్ద అత్తాపూర్ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ యువకుడు 'ఘోస్ట్' అని ఆంగ్లంలో రాసి ఉన్న నెంబర్ ప్లేట్ లేని కారులో వేగంగా దూసుకువచ్చి పోలీసులను చూసి అదే వేగంతో వెనక్కు వెళ్లాడు. పోలీసులు వాహనాన్ని ఆపేందుకు ప్రయత్నించగా మరింత వేగంతో ముందుకు దూసుకువచ్చాడు.మితిమీరిన వేగంతో ఉండడంతో పోలీసులు అప్రమత్తమై పక్కకు జరగడంతో పెను ప్రమాదం తప్పింది. నెంబర్ ప్లేటుపై గోస్ట్ అని రాసి ఉంది.శుక్రవారం సీసీ కెమెరాలు జల్లెడ పట్టి చివరకు టోలిచౌకి సాలార్‌జంగ్ కాలనీకి చెందిన మహమ్మద్ ఫయాద్‌ఉద్దీన్(20)గా గుర్తించారు. సుజుకి ఫ్రాంక్స్ కారును, నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.

# భారత్‌లో కెనడియన్ టెక్ విప్లవం.. ఐఐటీ తిరుపతి, వన్ ఇండియాతో డీప్‌స్పేషియల్ కీలక ఒప్పందాలు

జియోస్పేషియల్ టెక్నాలజీ రంగాల్లో భారత్–కెనడా భాగస్వామ్యం సరికొత్త మైలురాయిని చేరింది. ప్రముఖ కెనడియన్ జియో–ఏఐ సంస్థ డీప్‌స్పేషియల్.. భారత్‌లో రెండు కీలక భాగస్వామ్య ఒప్పందాలను కుదుర్చుకుంది. ఐఐటీ తిరుపతి ఇన్నోవేషన్ హబ్ ఐఐటీటీఎన్ఐఎఫ్, ప్రముఖ డిజిటల్ న్యూస్ నెట్‌వర్క్ నిర్వహణ సంస్థ గ్రేనియం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్‌తో ఈ అవగాహన ఒప్పందాలు కుదిరాయి. కెనడా అంతర్జాతీయ వాణిజ్య మంత్రి మణీందర్ సిద్ధు నేతృత్వంలో దాదాపు 300 మంది ప్రతినిధులతో భారత్ వచ్చిన టీమ్ కెనడా వాణిజ్య పర్యటనలో భాగంగా, బెంగళూరు వేదికగా ఈ ఒప్పందాలు జరిగాయి.

### ఐఐటీ తిరుపతితో జియో–ఏఐ పరిశోధనలు..

ఐఐటీ తిరుపతికి చెందిన నవావిష్కార్ ఐ–హబ్ ఫౌండేషన్‌తో కుదిరిన ఒప్పందం ద్వారా జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, పొజిషనింగ్ సిస్టమ్స్, స్పేషియల్ ఏఐ రంగాల్లో ఉమ్మడి పరిశోధనలు జరగనున్నాయి. అలాగే స్టార్టప్ సంస్థల ఇంక్యుబేషన్, నూతన ఆవిష్కరణల వాణిజ్యీకరణపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా స్పిన్ ల్యాబ్స్ నెట్‌వర్క్ ద్వారా ఎక్స్‌ప్లోర్ పేరుతో అంతర్జాతీయ జియో–ఏఐ మెంటార్‌షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. దీని ద్వారా విద్యార్థులు, యువ పరిశోధకులకు లొకేషన్–ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, ఏఐ రంగాల్లో ప్రత్యక్ష అనుభవం లభించనుంది. ఈ ఒప్పందంపై ఐఐటీటీఎన్ఐఎఫ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ రోషన్ కె. శ్రీవాస్తవ్, డీప్‌స్పేషియల్ వ్యవస్థాపకుడు, సీఈవో డాక్టర్ రాహుల్ కుష్వా సంతకాలు చేశారు.

### క్లాస్‌రూమ్‌లకు విశ్వసనీయ జర్నలిజం

మరో ఒప్పందంలో భాగంగా.. డిజిటల్ మీడియా దిగ్గజం వన్ ఇండియా డీప్‌స్పేషియల్‌కు చెందిన విద్యార్థుల లెర్నింగ్ వేదిక ఎడ్‌స్క్ ఎక్స్‌ప్రెస్‌తో చేతులు కలిపింది. విద్యార్థుల్లో కరెంట్ అఫైర్స్ పట్ల ఆసక్తిని పెంచడం, మీడియా అక్షరాస్యతను అలవర్చడం, లోతైన ఆలోచనా ధోరణిని పెంపొందించడం దీని ప్రధాన లక్ష్యం. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు విశ్వసనీయ వార్తలు అందించడంతో పాటు, వార్తలను అర్థం చేసుకుని విశ్లేషించే సామర్థ్యాన్ని ఈ వేదిక కల్పిస్తుంది. ఈ ఒప్పందంపై వన్ ఇండియా సీఈవో రవణన్ ఎన్, డాక్టర్ రాహుల్ కుష్వా సంతకాలు చేశారు. "పాజిటివ్ న్యూస్ అంటే కేవలం సాధారణ వార్త కాదు.. సమాజంలో మార్పు ఎలా సాధ్యమో చూపించే సాధనం. విశ్వసనీయ వార్తా సమాచారం న్యూస్‌రూమ్‌లకే పరిమితం కాకుండా క్లాస్‌రూమ్‌లకు చేరాలి" అని రవణన్ పేర్కొన్నారు.

### భారత్–కెనడా మధ్య రూ.1,800 కోట్ల వాణిజ్య ఒప్పందాలు

# ఎల్‌నినో వేళ నీరు, విద్యుత్ పొదుపు చేయండి

మొదటిపేజీ తరువాయి

ఎల్ నినో ప్రభావం తో నేను కూడా నీటిని పొదుపు గా వాడుకుంటున్నానని...విద్యుత్ ను కూడా ఆదా చేస్తున్నానని అన్నారు మంత్రి వివేక్. ఎల్ నినో నేపథ్యంలో ప్రతిఒక్కరు పొదుపును పాటించాలని... ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు మంత్రి వివేక్.

కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు ఇప్పటికే చెక్కుచెదరలేదని... బీఆర్ఎస్ హయాంలో లక్ష కోట్లతో కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టు కుంగిందని అన్నారు. నాణ్యత లోపం,అవకతవకలే కారణంగానే ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు మంత్రి వివేక్. మేడిగడ్డ పంపులు ఆన్ చేయాలంటున్న కేటీఆర్ బ్యారేజ్ ఎందుకు నిర్మించారు ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు మంత్రి వివేక్. ప్రాణహిత చేవెళ్ల నిర్మిస్తే తాగు సాగునీరుకి ఇబ్బందులు ఉండకపోతుండేనని అన్నారు. రాజకీయాలుచూడండి

తెలంగాణ ఏర్పడక ముందు 20 ఎకరాల భూమి ఉంటే పదేళ్లలో 300 ఎకరాలు అక్రమంగా ఎలా సంపాదించుకున్నారని ప్రశ్నించారు. పదేళ్లలో కేసీఆర్ కుటుంబం వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి సంపాదించారని అన్నారు. కొండపోచమ్మ సాగర్ నుంచి 50 కోట్ల ప్రజా ధనంతో ప్రత్యేక కాలువలతో కేసీఆర్ తన ఫామ్ హౌస్ కు నీళ్లను తెప్పించుకున్నారని అన్నారు.

2016కు ముందు కేసీఆర్ ఫామ్ హౌస్ ఎదురుగా చెరువే లేదని...కానీ 58 ఎకరాలలో పొందురంగ చెరువును తవ్వించి మోటార్ల ద్వారా ఫాం హౌస్ నుండి పంట పొలాలకు నీళ్లను మళ్లించుకున్నారని అన్నారు. ఇందులో 50 కోట్ల ప్రజాధనం తన సొంతానికి వాడుకున్నాడని... ఏకంగా మూడు ఎకరాల బావిని తవ్వి తన భూములనే బంగారంగా మార్చుకొని తెలంగాణ ప్రజల నోట్లో మట్టి కొట్టాడని అన్నారు మంత్రి వివేక్.

వంద కేసులు ఉన్న బాల్క సుమన్ కు వంద కోట్లు ఎలా వచ్చాయని.. గత అసెంబ్లీ ఎన్నికల్లో 70 కోట్లను ఖర్చు చేశాడని అన్నారు. బాల్క సుమన్ అఫిడఫిట్ ను ప్రజలు గమనించాలని అన్నారు మంత్రి వివేక్.

# నీటి వృథాపై జలమండలి సీరియస్.. పబ్‌కు రూ.20 వేల జరిమానా, వాటర్ కనెక్షన్ కట్!

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ మహానగరంలో తాగునీటి వృథా, దుర్వినియోగాన్ని అరికట్టేందుకు జలమండలి కఠిన చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ సర్కిల్, జూబ్లీహిల్స్ వార్డు పరిధిలోని రోడ్ నంబర్ 45, ప్లాట్ నంబర్ 872లో ఉన్న ఫోర్ ఫాదర్స్ పబ్ లో నీటి దుర్వినియోగానికి సంబంధించి అందిన ఫిర్యాదుపై జలమండలి అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల అనంతరం నీటి దుర్వినియోగానికి పాల్పడినట్లు గుర్తించి, సదరు పబ్ యాజమాన్యానికి రూ. 20 వేల జరిమానా విధించారు. అంతేకాకుండా తాగునీటి కనెక్షన్‌ను తొలగించడంతో పాటు జలమండలి ఫిల్లింగ్ స్టేషన్ నుంచి కమర్షియల్ వాటర్ ట్యాంకర్ల ద్వారా అందించే నీటి సరఫరాను కూడా నిలిపివేశారు.

రానున్న వేసవిలో నీటి లభ్యతపై ఒత్తిడి పెరిగే అవకాశమున్న నేపథ్యంలో ప్రతి నీటి చుక్కనూ పొదుపుగా వినియోగించుకోవాలని జలమండలి ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ముఖ్యంగా హోటళ్లు, రెస్టారెంట్లు, పబ్‌లు, ఇతర వాణిజ్య సంస్థలు తాగునీటిని వృథా చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించింది. నీటి దుర్వినియోగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలతో పాటు నీటి కనెక్షన్ల తొలగింపు వంటి కఠిన చర్యలు తీసుకుంటామని జలమండలి హెచ్చరించింది.

### వాటర్ వేస్ట్ చేస్తే ఫిర్యాదు చేయండి

తాగునీటి వృథా, దుర్వినియోగానికి సంబంధించిన ఘటనలు ప్రజల దృష్టికి వచ్చిన పక్షంలో, సంబంధిత ఫొటోలు, వీడియోలు, వ్యక్తులు లేదా సంస్థల వివరాలు, ఘటన జరిగిన ప్రాంతం, పూర్తి చిరునామాతో సహా జలమండలి వాట్సాప్ నంబర్ 99499 30003కు సమాచారం అందించాలని జలమండలి విజ్ఞప్తి చేసింది. అదేవిధంగా కస్టమర్ కేర్ నంబర్ 155313 ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని తెలిపింది.

అందిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, ఉల్లంఘనలు నిర్ధారణ అయిన పక్షంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను పూర్తి గోప్యంగా ఉంచుతామని జలమండలి హామీ ఇచ్చింది. తాగునీటి సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరింది.

# ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల జీతాల కోత అన్యాయం.. జీతాలు పెంచకపోతే ప్రజా ఉద్యమం: కవిత

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల వేతనాల తగ్గింపుపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని విమర్శించారు. జీవో 1195 ద్వారా కొందరి జీతాలు రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు తగ్గించారని ఆరోపించారు. ఉద్యోగుల వేతనాలను పెంచడంతోపాటు, వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏడు రాష్ట్రాల్లో ఉద్యోగులను క్రమబద్ధీకరించారని గుర్తుచేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యోగుల తరఫున పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

తెలంగాణలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఉద్యోగుల వేతనాలను తగ్గిస్తూ ప్రభుత్వం జీవో 1195 తీసుకురావడం అన్యాయమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. కేంద్రం నుంచి నిధులు వస్తున్నప్పటికీ ఉద్యోగుల జీతాల్లో కోతలు విధించడం సరికాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17 వేల మంది ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు పనిచేస్తుండగా.. వారిలో కొందరి వేతనాలను నెలకు రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు తగ్గించారని ఆరోపించారు. పెరుగుతున్న ధరలు, ద్రవ్యోల్బణం, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఉద్యోగుల జీతాలు తగ్గించడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఆదివారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల జేఏసీ నాయకులతో కలిసి కవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కొందరు ఉద్యోగుల వేతనాలను పెంచి, మరికొందరి జీతాలను తగ్గించడం వివక్షకు నిదర్శనమని విమర్శించారు. ఉద్యోగుల వేతనాల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు అందిస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం వారికి సమయానికి జీతాలు చెల్లించడం లేదని ఆరోపించారు. ఉద్యోగుల శ్రమను దోచుకునే విధంగా వ్యవహరిస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల వేతనాల అంశంపై సమగ్ర సమీక్ష నిర్వహించి, వారికి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కవిత కోరారు. వేతనాల తగ్గింపునకు సంబంధించిన పరిస్థితులను పరిశీలించి, ఉద్యోగుల జీతాలను పెంచేలా వైద్యారోగ్య శాఖ మంత్రికి ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ఉద్యోగులకు ఏటా ఐదు శాతం వేతన పెంపు ఉండాలనే నిబంధనలు ఉన్నాయని పేర్కొంటూ, అలాంటప్పుడు జీతాలను తగ్గించడం వెనుక కారణాలేమిటని ప్రశ్నించారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు వారి సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కవిత ఆరోపించారు. దేశంలోని ఏడు రాష్ట్రాల్లో ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌లోనూ ఈ ప్రక్రియ చేపట్టారని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల వేతనాలను 30 శాతం పెంచడంతోపాటు, వారిని క్రమబద్ధీకరించే అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేశారని పేర్కొన్నారు. తెలంగాణలో ఉద్యోగులకు అందాల్సిన నిధులను ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారంటూ విమర్శలు చేశారు. రాష్ట్రంలోని ఎన్‌హెచ్ఎం ఉద్యోగులందరి వేతనాలను పెంచి, వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని కవిత అన్నారు. టీకాల కార్యక్రమాలతోపాటు స్థానికంగా ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడంలో వారి సేవలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఉద్యోగులు ఒక్కరోజు విధులకు దూరమైనా గ్రామీణ ఆరోగ్య వ్యవస్థపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. వేతనాల కోతకు నిరసనగా ధర్నా చేసేందుకు అనుమతి కోరినా ఇవ్వడం లేదని, వైద్యారోగ్య శాఖ మంత్రి ఉద్యోగులకు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే వారి తరఫున పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని కవిత హెచ్చరించారు.

# JEE Advanced లో మార్పులు.. మూడో ప్రయత్నంకు అవకాశం ఉంటుందా?

మొదటిపేజీ తరువాయి

ఐఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష విధానంలో రానున్న సంవత్సరాల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న పరీక్ష విధానం తక్షణ భవిష్యత్తులో మారకపోయినా, వచ్చే కొన్నేళ్లలో సమగ్ర సంస్కరణలు చేపట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఐఐటీ కాన్పూర్ డైరెక్టర్ మనీంద్ర అగర్వాల్ వెల్లడించారు. ఈ పరీక్ష కోచింగ్‌పై అధికంగా ఆధారపడుతోందని, ఆ పరిస్థితిని మార్చాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మార్పులు వెంటనే ఉండకపోవచ్చని, అయితే రాబోయే కొన్నేళ్లలో పరీక్ష విధానాన్ని పునర్వ్యవస్థీకరించే అవకాశం ఉందని తెలిపారు. పరీక్షలో కోచింగ్‌పై ఆధారపడటాన్ని తగ్గించే దిశగా చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

### మూడోసారి పరీక్ష రాసే అవకాశం ఉంటుందా?

ప్రస్తుతం జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను వరుసగా రెండేళ్లు మాత్రమే రాసేందుకు అభ్యర్థులకు అవకాశం ఉంది. అయితే మూడోసారి పరీక్ష రాసేందుకు అవకాశం కల్పించే అంశం కూడా పరిశీలనలో ఉందని మనీంద్ర అగర్వాల్ తెలిపారు. అందరికీ సాధారణంగా మూడో అవకాశం ఇవ్వడం కాకుండా, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే అనుమతించే విధానంపై చర్చిస్తున్నట్లు చెప్పారు. అయితే దీనికి సంబంధించిన స్పష్టమైన విధానం ఇంకా ఖరారు కాలేదని వెల్లడించారు. మరోవైపు, పరీక్షకు సిద్ధమయ్యే విద్యార్థుల్లో మూడో అవకాశం కల్పించాలనే డిమాండ్ పెరుగుతోంది. ఈ మేరకు విద్యార్థులు ప్రారంభించిన ఆన్‌లైన్ పిటిషన్‌కు 12,000 మందికి పైగా సంతకాలు వచ్చినట్లు ఒక జేఈఈ అభ్యర్థి పేర్కొన్నారు. మూడో ప్రయత్నానికి అనుమతించాలని లేదా మూడేళ్ల వ్యవధిలో రెండుసార్లు పరీక్ష రాసే వెసులుబాటు కల్పించాలని వారు కోరుతున్నారు.

ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలకు చెందిన విద్యార్థులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థులు జేఈఈ పరీక్షపై ముందస్తు అవగాహన, నాణ్యమైన కోచింగ్ పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థులు చెబుతున్నారు. కొందరికి ఇంటర్ పూర్తయిన తర్వాతే జేఈఈ గురించి తెలుస్తోందని, మరికొందరు అనారోగ్యం లేదా ప్రమాదాల కారణంగా తమ ప్రయత్నాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని పేర్కొంటున్నారు. అయితే మూడో అవకాశం కల్పించడం వల్ల ప్రయోజనాలతో పాటు ప్రతికూలతలు కూడా ఉంటాయని అగర్వాల్ అభిప్రాయపడ్డారు. మరికొంతమంది విద్యార్థులకు మెరుగైన అవకాశం లభించినప్పటికీ, చాలామంది మరో ఏడాది సమయాన్ని వెచ్చించి, అదనపు కోచింగ్ కోసం ఎక్కువ డబ్బు ఖర్చు చేసే పరిస్థితి రావచ్చని చెప్పారు. విద్యార్థుల ప్రయోజనాలు, ఆర్థిక భారం, మానసిక ఒత్తిడి వంటి అంశాలను సమతుల్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

### జేఈఈ అడ్వాన్స్‌డ్ లేకుండానే కొన్ని కోర్సుల్లో ప్రవేశాలు

సంప్రదాయ ఐఐటీ కోర్సుల్లో ప్రవేశాలకు జేఈఈ అడ్వాన్స్‌డ్ ప్రధాన మార్గంగానే కొనసాగుతుందని అగర్వాల్ స్పష్టం చేశారు. అయితే కొన్ని ప్రత్యేక కోర్సుల్లో ప్రత్యామ్నాయ విధానాల ద్వారా విద్యార్థులను చేర్చుకునే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఇందులో భాగంగా ఐఐటీ కాన్పూర్, ఐఐటీ మద్రాస్ సహకారంతో ప్రారంభించిన బ్యాచిలర్ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ (దీ జఎఎవతీ) కోర్సును ఉదాహరణగా పేర్కొన్నారు. ఈ కోర్సులో జేఈఈ అడ్వాన్స్‌డ్ స్కోరు తప్పనిసరి కాకుండా, జేఈఈ మెయిన్ స్కోరు, సైబర్ సెక్యూరిటీ రంగంలో అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేసే విధానాన్ని అనుసరించారు. ఈ ప్రక్రియలో ఎంపికైన సుమారు 120 మంది అభ్యర్థులను క్యాంపస్‌లో నిర్వహించిన హ్యాకథాన్‌కు ఆహ్వానించారు. అంతర్జాతీయ స్థాయి ఒలింపియాడ్‌లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కూడా ఐఐటీల్లో ప్రవేశాలు పొందేందుకు ప్రత్యేక మార్గాలు ఉన్నాయి.ఐఐటీ కాన్పూర్ పరిశోధనా సదుపాయాలను అభివృద్ధి చేయడం, నాలుగు కొత్త విద్యార్థుల వసతి గృహాలను నిర్మించడం, మానసిక ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వంటి లక్ష్యాలతో నిధుల సమీకరణ చేపడుతోంది. 2029 మార్చి నాటికి ఒక బిలియన్ డాలర్ల నిధులను సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో దాదాపు సగం మొత్తానికి ఇప్పటికే హామీలు లభించాయని అగర్వాల్ తెలిపారు. ఈ నిధులను పరిశోధన, విద్యార్థుల వసతి, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగించనున్నారు. మానసిక ఒత్తిడిని ఎదుర్కొనే వారందరికీ ప్రశాంతమైన వాతావరణాన్ని అందించడమే ప్రతిపాదిత కేంద్రం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఐఐటీ కాన్పూర్‌లో పది మంది పూర్తికాల కౌన్సెలర్లు సహా ఇతర నిపుణులు విద్యార్థులకు సేవలు అందిస్తున్నారు. విద్యార్థులు ఆన్‌లైన్ వీడియోలు, కృత్రిమ మేధ సాధనాలపై ఎక్కువగా ఆధారపడుతున్న నేపథ్యంలో బోధనా పద్ధతులు కూడా మారాల్సిన అవసరం

# ఇద్దరు అరెస్టు...పరారీలో మరొకరు..

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;**

డిజిటల్ అరెస్టు పేరుతో బాధితుల నుంచి నగదును కొట్టేసిన వాటిని దారి మళ్లించేందుకు సహకరిస్తున్న ఇద్దరిని హైదరాబాద్ సీసీఎస్ సైబర్ క్రైం పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. 2025 మార్చి నెలలో నగరానికి చెందిన ఓ వ్యక్తికి గుర్తు తెలియని వ్యక్తులు వాట్సాప్ కాల్స్ చేసి తాము ఢిల్లీ పోలీసులమని మాట్లాడారు. మీ ఆధారా కార్డు, మీ వేలిముద్రలతో 6.80 కోట్ల రూపాయాల మనీ లాండరింగ్ జరిగిందని బెదిరించారు. మిమ్మల్ని అరెస్టు చేస్తామని భయపెట్టించారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశమని భయాందోళన రేపారు. మీ ఖాతాల్లోని డబ్బులని పంపిస్తే వెరిఫికేషన్ చేసి తిరిగిస్తామని చెప్పి బాధితుడి, ఆయన కూతురు నుంచి 29 లక్షల రూపాయలను వివిధ ఖాతాల్లోకి బదిలీ చేసుకున్నారు. డబ్బు ఎంతకీ తిరిగి ఇవ్వకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ చీటింగ్ కేసు దర్యాప్తు చేసిన సీసీఎస్ సైబర్ క్రైం పోలీసులు అమీర్ పేట్ కు చెందిన అష్వాక్ అహ్మద్, అహ్మద్ నజీబ్ ఉద్దీన్ లను అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ ఇద్దరు ఆర్థిక కష్టాలలో సతమవుతున్న తరుణంలో బెంగళూరుకు చెందిన సచిన్ వీరికి వాట్సాప్ లో పరిచయమైయ్యాడు. సచిన్ డిజిటల్ అరెస్టు ద్వారా బాధితుల నుంచి కొట్టేసిన డబ్బును దారి మళ్లించేందుకు మ్యూల్



ఖాతాలు కావాలని, అందుకు భారీ కమీషన్లు ఇస్తానని ఆఫర్ ఇచ్చాడు. దీంతో ఈ ఇద్దరు మ్యూల్ ఖాతాలను ఇచ్చారు. సచిన్ బాధితుల నుంచి వచ్చిన డబ్బును ఈ ఇద్దరీ మ్యూల్ ఖాతాలలో వేసే వాడు. దానిని వీరు చెక్ రూపంలో విత్ డ్రా చేసి తిరిగి వాటిని సచిన్ చెప్పినట్లుగా క్యాష్ డిపాజిట్ మెషీన్ ల ద్వారా పలు ఖాతాల్లో వేసే వారు. ఆ తర్వాత సచిన్ వాటిని ఆన్ లైన్ లో యూఎస్డిటీ డిజిటల్ కరెన్సిని కొనుగోలు చేసి



వాటిని ఇండియన్ కరెన్సీ కింద కొనుగోలు చేసి దోచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ప్రక్రియకు సంబంధించిన పూర్తి ఆధారాలను సేకరించి ఇద్దరు నిందితులు అష్వాక్ హూస్సేన్, అహ్మద్ నజీబ్ ఉద్దీన్ ల అరెస్టును ఆదివారం ప్రకటించారు. సచిన్ కోసం గాలిస్తున్నారు. ఇద్దరు నిందితుల నుంచి మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.

# నామినేషన్ల అడ్డగింతపై కూటమి ప్రభుత్వంపై షర్మిల ఆగ్రహం

**రాష్ట్రంలో హింసాత్మక పాలన సాగుతోంది.. ఎన్నికల సంఘం తక్షణమే స్పందించాలి: ఏపీ పీసీసీ చీఫ్**

**అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**

రాష్ట్రంలో సుపరిపాలన, పారదర్శకత కొరవడ్డాయని, కూటమి ప్రభుత్వం హింసాత్మక పాలన సాగిస్తోందని ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల వేళ అధికారాన్ని అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, భౌతిక దాడులకు పాల్పడటం, నామినేషన్ పత్రాలను చించేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. ఈ మేరకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వంపై ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు.

పులివెందుల, కడప, జమ్మలమడుగు, రాయచోటి, ప్రొద్దుటూరు, పుంగనూరు ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థులపై దాడులు జరిగాయని, నామినేషన్ పత్రాలను చించివేశారని షర్మిల ఆరోపించారు. అభ్యర్థులను బెదిరించడం, నామినేషన్ల ప్రక్రియకు ఆటంకాలు కల్పించడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలుపోటములను ప్రజలే నిర్ణయించాలని, ఇలాంటి దాడులతో అభ్యర్థుల హక్కులను హరించడం సరికాదని స్పష్టం చేశారు.



ఎన్నికల సంఘాన్ని అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసేలా చేస్తున్నారని షర్మిల విమర్శించారు. కిరాయి గూండాలు, రౌడీలతో బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, నామినేషన్ కేంద్రాల వద్ద మంత్రులే ఉండి హెచ్చరికలు జారీ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు.


ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ముకాస్తోందని ఆమె విమర్శించారు. ప్రతిపక్షాలను అణచివేయడం, అభ్యర్థులను భయపెట్టడం, ప్రశ్నించే గొంతులను అణగదొక్కడం ప్రభుత్వ బలహీనతకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. అధికారం శాశ్వతం కాదని, ప్రజాస్వామ్యం ఎవరి సొత్తూ కాదని చంద్రబాబుకు హితవు పలికారు.

**ఎన్నికల సంఘం తక్షణమే స్పందించాలి**

నామినేషన్ల ప్రక్రియలో అక్రమాలు జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణమే స్పందించి నిష్పక్షపాత విచారణ జరపాలని షర్మిల డిమాండ్ చేశారు. బలవంతంగా ఏకగ్రీవాలు చేయాలని ప్రయత్నించిన ప్రాంతాల్లో ఎన్నికల ప్రక్రియను నిలిపివేసి, అభ్యర్థులకు తిరిగి నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, నిరంకుశ ధోరణులను ప్రశ్నించాలని షర్మిల పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులపై దాడులు, నామినేషన్ల అడ్డగింతకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది ఇప్పుడు కీలకంగా మారింది.

# 70 లక్షల మంది ఓటర్లనే తొలగించారు: ఆర్థికవేత్త భల్లా

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**



ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ద్వారా 13 కోట్ల ఓటర్ల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించారని కొంతకాలంగా దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. అయితే, వారిలో నిజంగా అర్హులైన ఓటర్ల ఎంత మంది ఉన్నారనే ప్రశ్నకు ఆర్థికవేత్త సుర్జిత్ భల్లా వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ మేరకు ఆయన ఒక బ్లాగ్‌లో ఆ వివరాలను ప్రచురించారు. సర్ ప్రక్రియ ముగిసిన రాష్ట్రాల్లో 70 లక్షల మంది అర్హులైన ఓటర్లను మాత్రమే వివరణ లేకుండా తొలగించి ఉండవచ్చని అన్నారు.సర్ ముగిసిన రాష్ట్రాల్లో 13 కోట్ల మంది ఓటర్లను తొలగించారని ప్రచారం జరుగుతోంది. అయితే, అవి ఇంకా డ్రాఫ్ట్ స్టేజ్ డిలీషన్లలోనే ఉన్నాయి. అంటే ఆ ఓటర్ల పేర్లను రికార్డుల నుంచి తొలగించాలా వద్దా అన్న ప్రతిపాదన ఉంది. వాటిలో మరణాలు, రీలొకేషన్లు, డూప్లికేషన్ వంటి చట్టబద్ధమైన కారణాలు ఉన్నాయి. అలాగే తుది ఓటరు జాబితాలు ఇంకా పబ్లిష్ కాని రాష్ట్రాలు కూడా అందులో ఉన్నాయి. జనాభా, అధికారిక జనన మరణాల డేటా, సర్‌కు ముందు జరిగిన రిజిస్ట్రేషన్లు వంటి వివరాల ఆధారంగా 70 లక్షల మంది ఓటర్లను వివరణ లేకుండా తొలగించి ఉండవచ్చు. వివరణ లేకుండా అంటే 70 లక్షల మందిలో ప్రతి ఒక్కరినీ తప్పుగా తొలగించారని కాదు' అని భల్లా పేర్కొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో తపాలా శాఖ పురోగతి

**స్పెషల్ క్యాంపెయిన్ 6.0లో లక్షకు పైగా ఫిర్యాదుల పరిష్కారం**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (ట్రైనెట్ న్యూస్):**

స్పెషల్ క్యాంపెయిన్ 6.0లో భాగంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పరిశుభ్రత, ఈ--వ్యర్థాల నిర్వహణలో తపాలా శాఖ గణనీయమైన పురోగతి సాధించింది. దేశవ్యాప్తంగా అక్టోబర్ 2 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పెండింగ్ అంశాల పరిష్కారం, రికార్డుల సమర్థ నిర్వహణ, కార్యాలయాల్లో స్థల వినియోగం మెరుగుదలపై దృష్టి సారించింది.అక్టోబర్ 16 నాటికి 1,00,214 ప్రజా ఫిర్యాదులను పరిష్కరించినట్లు తపాలా శాఖ వెల్లడించింది. మొత్తం 1.50 లక్షల ఫిర్యాదుల పరిష్కార లక్ష్యంలో సుమారు 67 శాతం సాధించినట్లు తెలిపింది. అలాగే 1,500 అప్పీళ్ల పరిష్కార లక్ష్యానికి గాను 764 అప్పీళ్లను పరిష్కరించి, సుమారు 51 శాతం పురోగతి నమోదు చేసింది.దేశవ్యాప్తంగా 1.35 లక్షల ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు తపాలా కార్యాలయాలు సహా 73,814 ప్రదేశాల్లో నిర్వహించింది. ఇది మొత్తం లక్ష్యంలో సుమారు 55 శాతమని పేర్కొంది.అక్టోబర్ 2 నుంచి 3,06,026 కిలోల తుక్కును విక్రయించడం ద్వారా రూ.67.56 లక్షల ఆదాయం సమకూరింది. శాస్త్రీయ ఈ--వ్యర్థాల నిర్వహణలో భాగంగా 17,980 కిలోల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తొలగించి రూ.27.64 లక్షల ఆదాయం పొందినట్లు వివరించింది.'వ్యర్థాల నుంచి సంపద' భావనకు అనుగుణంగా పశ్చిమ బెంగాల్ పోస్టల్ సర్కిల్ వినూత్న కార్యక్రమం చేపట్టింది. కోల్‌కతాలోని మెయిల్ మోటార్ సర్వీస్ సీనియర్ మేనేజర్ గదిని పాత కలపతో శాఖకు చెందిన వడ్రంగులు, మల్టీ టాస్కింగ్ సిబ్బంది పునరుద్ధరించారు.పౌర సేవలను మెరుగుపరిచేందుకు ప్రవేశపెట్టిన 'డిజిపోస్ట్' ద్వారా గుజరాత్ పోలీసులు జారీ చేసే ట్రాఫిక్ ఈ--చలాన్లను డిజిటల్‌గా స్వీకరించి, ముద్రిత రూపంలో ప్రజలకు అందజేస్తున్నారు. ప్రచార కార్యక్రమం మిగిలిన రోజుల్లో నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు చర్యలను మరింత వేగవంతం చేస్తామని తపాలా శాఖ తెలిపింది.

## విదేశీ సంస్థలకు రహస్య సమాచారం.. పోలీసుల అదుపులో ఆర్మీఅధికారి భార్య



విదేశీ గూఢచర్య సంస్థలకు దేశ రక్షణకు సంబంధించిన సున్నితమైన సమాచారం చేరవేస్తున్నారనే ఆరోపణలతో.. ఆర్మీ అధికారి భార్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దేశ భద్రతపై ప్రత్యక్ష ప్రభావం చూపే సున్నితమైన పత్రాలు, ఫోటోలు, ఎలక్ట్రానిక్ డేటాను రహస్యంగా సేకరించడం, బదిలీ చేయడం వంటి విషయాల్లో విదేశీ ఏజెంట్లకు సహకరిస్తున్నట్లు నిఘా వర్గాల సమాచారం అందినట్లు తెలిపారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం..

పరిశోధన సంబంధిత కార్యకలాపాలను ఆర్మీ అధికారి పర్యవేక్షించేవారు. ఆయన భార్యకు కొన్ని నెలల క్రితం.. సోషల్ మీడియాలో పలువురు వ్యక్తులు పరిచయం అయ్యారు. వారు తమను తాము విద్యావేత్తలుగా చెప్పుకొన్నారు. వ్యాసాలను ప్రచురిస్తామని నమ్మించి రక్షణ అంశాలపై వ్యాసాలు రాయించారు. ఎటువంటి అనుమానం రాకుండా ఉండేందుకు మొదట పర్యావరణం, భౌగోళిక రాజకీయాలకు సంబంధించిన అంశాలపై వ్యాసాలు రాయిస్తూ.. క్రమంగా రక్షణ రంగానికి సంబంధించిన విషయాల వైపు మళ్లించారు. ఈ విషయం తెలియని మహిళ వారిని నిజమైన విద్యావేత్తలుగా నమ్మి.. వారి ఉచ్చులో పడిపోయింది. రక్షణ, ఆయుధ వ్యవస్థలపై వ్యాసాలతో పాటు కీలక సైనిక స్థావరాల ఫొటోలు, వీడియోలు వాటిలో పొందుపరిచింది. రక్షణ రంగానికి సంబంధించిన వివరాలను కూడా ఆమె వారికి చేరవేసిందా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

# పంజాబ్‌లో బాధిత కుటుంబాలను పరామర్శించనున్న అమిత్ షా

**'చిట్టా' మాదకద్రవ్య వ్యాపారాన్ని ప్రశ్నించి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలతో 20న భేటీ**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (ట్రైనెట్ న్యూస్):**

పంజాబ్‌లో 'చిట్టా'గా పిలిచే సింథటిక్ మాదకద్రవ్యాల వ్యాపారులకు వ్యతిరేకంగా గళమెత్తి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా అక్టోబర్ 20న పరామర్శించనున్నారు. మాన్సా, సంగ్రూర్, గురుదాస్‌పూర్‌లలో బాధిత కుటుంబాలను కలుసుకోనున్నట్లు తెలిపారు.

ఈ మేరకు 'ఎక్స్' వేదికగా స్పందించిన అమిత్ షా పంజాబ్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల ఊబిలోకి నెట్టడంలో పంజాబ్ ప్రభుత్వం ఏ అవకాశాన్నీ వదల్లేదని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో అనేక కుటుంబాలు తమ పిల్లలను కోల్పోయాయని, వారు అనుభవిస్తున్న దుఃఖాన్ని మాటల్లో వర్ణించలేమని పేర్కొన్నారు.

మాదకద్రవ్యాల అక్రమ వ్యాపారాన్ని ప్రశ్నించే వారి గొంతులను నొక్కే ప్రయత్నాలు ఫలించవని అమిత్ షా స్పష్టం చేశారు. ఇటువంటి చర్యలకు రాష్ట్ర ప్రజలు తగిన సమాధానం ఇస్తారని అన్నారు.

'చిట్టా' అక్రమ వ్యాపారంలో పాల్గొనే వారిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి కటకటాల వెనక్కి పంపుతుందని తెలిపారు. పంజాబ్‌తోపాటు దేశమంతటినీ మాదకద్రవ్యాల బెడద నుంచి విముక్తి చేయాలన్న సంకల్పంతో పనిచేస్తామని అమిత్ షా పేర్కొన్నారు.

# లేహ్ నుంచి తీవ్ర అస్వస్థతలో ఉన్న రోగి తరలింపు

**ప్రతికూల వాతావరణంలో అర్ధరాత్రి వైమానిక దళం అత్యవసర సేవలు**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (ట్రైనెట్ న్యూస్):**



తీవ్ర అస్వస్థతతో ఉన్న 30 ఏళ్ల పౌరుడిని భారత వైమానిక దళం అత్యవసరంగా లేహ్ నుంచి ఢిల్లీలోని పాలంకు తరలించింది. స్వల్ప వ్యవధిలో అందిన సమాచారం మేరకు సీ--130జే విమానంతో అర్ధరాత్రి ఈ వైద్య తరలింపు కార్యక్రమాన్ని చేపట్టింది.చీకటి, ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య వైమానిక దళ సిబ్బంది సమన్వయంతో సకాలంలో రోగిని పాలంకు చేర్చారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)కు తరలించారు.క్లిష్ట పరిస్థితుల్లోనూ అత్యవసర మానవతా అవసరాలకు తక్షణం స్పందించగల భారత వైమానిక దళం కార్యాచరణ సన్నద్ధతకు ఈ ఘటన నిదర్శనంగా నిలిచింది.

# ఆసియా పారా క్రీడల్లో భారత బృందానికి ప్రధాని శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (ట్రైనెట్ న్యూస్):**

జపాన్‌లోని ఐచి--నగోయాలో ఆసియా పారా క్రీడలు--2026 ప్రారంభమవుతున్న సందర్భంగా భారత క్రీడాకారుల బృందానికి ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు.భారత పారా అథ్లెట్ల పట్ల దేశం ఎంతో గర్విస్తోందని ప్రధాని పేర్కొన్నారు. వారి పట్టుదల, అంకితభావం, మొక్కవోని స్ఫూర్తి 140 కోట్ల మంది భారతీయులకు ప్రేరణగా నిలుస్తున్నాయని కొనియాడారు.క్రీడాకారులు ఆత్మవిశ్వాసంతో పోటీల్లో పాల్గొని, అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ప్రధాని ఆకాంక్షించారు.

# నేడే ఫ్యూచర్ సిటీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన.. పోలీస్ కమిషనరేట్ ప్రారంభం, అభివృద్ధిపై సమీక్ష

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు (సోమవారం) ఫ్యూచర్ సిటీలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పలు కీలక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు, ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్యాహ్నం 3:30 గంటలకు ఇబ్రహీంపట్నంలో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ప్రారంభించనున్నారు. అనంతరం సాయంత్రం 5:30 గంటలకు భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని సందర్శించనున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కార్యకలాపాలు, నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన అంశాలను పరిశీలించనున్నారు.

అనంతరం సాయంత్రం 6 గంటలకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (నియామ్ ) క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమం తర్వాత ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై నిర్వహించే సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. ఫ్యూచర్ సిటీని అంతర్జాతీయ స్థాయి అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న ప్రణాళికలు, మౌలిక సదుపాయాల కల్పన, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో చేపట్టనున్న కార్యక్రమాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# రైతుల కష్టాలు తీరాలి.. పాడిపంటలతో పల్లెలు సుభిక్షంగా ఉండాలి

**రవీందర్ యాదవ్.**
**భవానీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**





**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;**

ఫరూఖ్‌నగర్: రైతుల కష్టాలు తొలగి పాడిపంటలతో పల్లెలు సుభిక్షంగా వర్ధిల్లాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు. శరన్నవరాత్రుల సందర్భంగా ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామంలోని భవానీమాత ఆలయాన్ని ఆయన సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు.

ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. భవానీమాత కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. రైతులు కష్టపడి పండించిన పంటలకు తగిన గిట్టుబాటు ధరలు లభించాలని అన్నదాతల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. పాడిపంటలతో గ్రామాలు కళకళలాడాలని. ప్రతి ఇంటా సిరిసంపదలు. ఆయురారోగ్యాలు. సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

శరన్నవరాత్రుల సందర్భంగా ఎలికట్ట భవానీమాత ఆలయం భక్తులతో సందడిగా మారింది. ప్రత్యేక పూజలు, అమ్మవారి దర్శనంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్ దంపతులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, సర్పంచులు గీత వీరేశం, జెట్ట కుమార్, రమేష్ యాదవ్, కౌన్సిలర్లు శారద శేఖర్, వసంత శ్రీనివాస్, గోపాల్, మాజీ సర్పంచ్ సాయి ప్రసాద్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు యుగంధర్, జూపల్లి శంకర్, నందకిషోర్, ఆలయ మాజీ చైర్మన్ ముత్యాల రాజు, నాయకులు సంజీవయ్య, రవి యాదవ్, మల్లేష్, మంగలి శ్రీశైలం, పురుగుల సురేష్, దినేష్ రెడ్డి, కృపత్ రెడ్డి, పిట్టల రాజు, బీఆర్ఎస్ యువ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బిలి మాజీ శాసనసభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;**



ఈ సందర్భంగా ఈ నెల 28న జరగనున్న బొబ్బిలి మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి వైఎస్సార్‌సీపీ పార్టీ తరఫున మున్సిపాలిటీలోని 36 వార్డులకు 36 మంది అభ్యర్థులను ఖరారు చేసినట్లు వెల్లడించారు. అలాగే, చైర్‌పర్సన్ పదవికి వైఎస్సార్‌సీపీ పార్టీ తరఫున శ్రీమతి తూముల అచ్చుతవల్లి గారు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయని విషయాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

అలాగే, నామినేషన్ల సందర్భంగా ఆంధ్ర రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, దాడులు, అడ్డంకులను ప్రస్తావిస్తూ, అధికార పార్టీ వైఖరి ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఇలాంటి పరిస్థితులు కొనసాగితే రాబోయే మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి తగిన వ్యతిరేకత ఎదురవుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకుని వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బొబ్బిలి మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ గారు,విజయనగరం జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి శంబంగి వేణుగోపాల్ నాయుడు గారు, విద్యాసంస్థల అధినేత తూముల భాస్కర రావు గారు,బొబ్బిలి పట్టణ పార్టీ అధ్యక్షులు చోడిగంజి రమేష్ నాయుడు గారు,అడ్వకేట్ మజ్జి జగన్నాథం గారు, పార్టీ సీనియర్ నాయకులు తూముల రామ్ సుధీర్ గారు ఉన్నారు.

# ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..!

**95 న్యూస్ పరిగి**





తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి నివాసంలో ఉమా రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని బతుకమ్మ సంబరాల్లో భాగస్వాములయ్యారు. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు,సంస్కృతి సంప్రదాయాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనడంతో ఎమ్మెల్యే నివాసంలో పండుగ సందడి నెలకొంది. సంప్రదాయబద్ధంగా సాగిన ఈ వేడుకలు అందరిలో ఆనందోత్సాహాలను నింపాయి. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొడుకుల రజిత వెంకటేష్, బాదం అఖిల శ్రీనివాస్, చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రాధాకృష్ణారెడ్డి,సురేఖ రెడ్డి, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, మహిళలు, చిన్నారులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు.

# మెట్టుగూడలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**మహిళలతో కలిసి కోలాటం ఆడిన ఆదం సంతోష్ కుమార్..**
**వేడుకలను ఘనంగా నిర్వహించిన ర్యాల రాజేందర్ యాదవ్**



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు మెట్టుగూడ డివిజన్‌లో అంబరాన్నంటాయి. మెట్టుగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట డీసీసీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను అందంగా పేర్చి, ఆటపాటలు, కోలాటాలతో ఉత్సాహంగా వేడుకల్లో మునిగిపోయారు.

తెలంగాణలో బతుకమ్మ పండుగ ప్రతి ఆడపడుచుకు ఎంతో ఇష్టమైన పండుగని, మహిళల ఆత్మీయతకు, తెలంగాణ సంస్కృతికి ఈ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు. మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ర్యాల రాజేందర్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని ఏర్పాట్లు చేశారు. దీంతో వేడుకల ప్రాంగణమంతా 200 మంది మహిళలతో పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ హాజరయ్యారు. ర్యాల రాజేందర్ యాదవ్‌తో కలిసి మహిళలతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలతో కలసి కోలాటం ఆడుతూ, ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొని వారిలో ఆనందాన్ని నింపారు. నాయకులు, మహిళలు కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకలను మరింత సందడిగా మార్చారు.

మహిళల కోసం ఇంత చక్కగా ఏర్పాట్లు చేసిన రాళ్ల రాజేందర్ యాదవ్‌కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలతో మమేకమై, ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిచ్చే నాయకుడిగా రాజేందర్ యాదవ్ తమకు అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున కార్పొరేటర్ అభ్యర్థిగా ర్యాల రాజేందర్ యాదవ్‌కు అవకాశం కల్పించాలని, ఆయనను భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు తాము కృషి చేస్తామని మహిళలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మెట్టుగూడలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు మహిళల ఉత్సాహం, తెలంగాణ సంప్రదాయాల వైభవం మధ్య విజయవంతంగా ముగిశాయి.

# కార్మికుల పక్షాన నిలబడతాం.. ఎమ్మెల్సీ కోదండరాం

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;**




మల్కాజ్గిరి నేరేడ్మేట్ డంపింగ్ యార్డ్ లో దసరా ఉత్సవాలు జిహెచ్ఎంసి లోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న కార్మికుల, ఉద్యోగుల పక్షాన నిలబడతామని, వారి సమస్యల పరిష్కారం కోసం కొట్లాడుతామని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండరాం పేర్కొన్నారు. మల్కాజిగిరి ఎంఎంసీ కార్మికులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు కోదండరాం ,స్థానిక డంపింగ్ యార్డ్ కమిటీ అధ్యక్షుడు సంజీవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోదండరాం పాల్గొని దసరా ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో సమస్యలు తెలియజేయడానికి ఒక తోవ దొరికిందని, ఈ తోవని ఉపయోగించుకొని కార్మికుల శ్రేయస్ కోసం పని చేస్తామని అన్నారు.జిహెచ్ఎంసి ట్రాన్స్పోర్ట్ విభాగం అసోసియేషన్ అధ్యక్షుడు జహీర్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి లో పెండింగ్లో ఉన్న అనేక సమస్యలను కోదండరాం సార్ నేతృత్వంలో పరిష్కరించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దయాకర్,అధికార ప్రతినిధి డి.స్.ప్రవీణ్ కుమార్ ను కార్మికులు సత్కరించారు, జైపాల్ రెడ్డి, సుధాకర్,దర్శన్,నగేష్,మరియు తదితరులు పాల్గొన్నారు

## సికింద్రాబాద్ మెట్టుగూడలో శ్రీ స్మశాన కాళీ సేవా ట్రస్టులి ఆధ్వర్యంలో దుర్గామాత పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;**

ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ నిర్వాహకులు గోగికర్ ఆనంద్ బాబు, శ్రీ హరి, ఆధ్వర్యంలో నిర్వహించారు. దుర్గామాత మండపముకి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు,డా. భవానీ వెంకటేష్, దబ్బికర్ గజానంద్, శ్రీ గతిక్, శివ, చింటూ,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పార్సిగుట్టా,సంజీవపురం, చెందిన జై భారత్ సేవా సమాజ్, ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి వేడుకలో



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;**

పార్సిగుట్టా,సంజీవపురం, చెందిన జై భారత్ సేవా సమాజ్, ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి వేడుకలో భాగంగా,ఆర్గనైజర్ శైలేందర్, వైస్ చైర్మన్ ఆంజనేయులు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా అమ్మ వారి మండపమున బతుకమ్మ కోలాటం మరియు అన్నదానం ఘనంగా నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని ఆయన అన్నారు

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రియ రమేష్, కుమార్, బిచ్చు, రామ్ కిషన్, బాబా, సంజయ్, రాఘవ్, రాజు, సాయి, శ్రీశైలం, వినోద్, హరీష్, నరేందర్‌లి మరియు టీమ్ సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దుర్గామాత నవరాత్రుల్లో భాగంగా, మెట్టుగూడ జై మాతాజీ యూత్ అసోసియేషన్,అధ్యక్షులు, శ్రీనివాస్ గుమ్మడి ఆధ్వర్యంలో



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;**

ఏర్పాటుచేసిన అమ్మవారి మండపము కి అసోసియేషన్ సభ్యులు బస్తీ వాసులు,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా టీమ్ నంబర్స్ మాట్లాడుతూ మా అమ్మవారి మండపమున, బతుకమ్మ కోలాటం మరియు అన్నదానం కి భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతారని,శి వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు

ఈ కార్యక్రమానికి

అసోసియేషన్ టీమ్ మెంబర్స్ జాకుల మహేష్, సాయి, శ్రీకాంత్, జగదీష్ దినేష్ రాథోడ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

## కట్ట మైసమ్మ ఆలయంలో అన్నప్రసాద పంపిణీ

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;**

సికింద్రాబాద్: చిలకలగూడలోని చారిత్రక కట్ట మైసమ్మ దేవాలయంలో ఆదివారం బీఆర్ఎస్



సీనియర్ నాయకుడు ఐరోల్ల సాయిబాబా ఆధ్వర్యంలో అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ హాజరై అన్నప్రసాద పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, చైర్మన్ గుంటి కృష్ణ, కార్యనిర్వహణాధికారి మహేందర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు

## దుర్గామాత పూజలు బతుకమ్మ సంబరాలు



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;
దుర్గామాత నవరాత్రుల్లో భాగంగా పార్సిగుట్ట సౌరాల బస్తి లో బజరంగ్ దళ్ యూత్ అసోసియేషన్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపము కి అసోసియేషన్ సభ్యులు బస్తీ వాసులు,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా టీమ్ నంబర్స్ మాట్లాడుతూ మా అమ్మవారి మండపమున బతుకమ్మ కోలాటం మరియు నిత్యం అన్నదానం కి భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతారని మరియు వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారుఈ కార్యక్రమానికి అసోసియేషన్ టీమ్ మెంబర్స్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

## ఆర్‌కే ఎన్‌క్లేవ్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు!

సైనిక్‌పురిలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా వేడుకలు



సైనిక్‌పురి, ఆర్‌కే ఎన్‌క్లేవ్‌లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. పండుగ వాతావరణంతో ఆర్‌కే ఎన్‌క్లేవ్ కళకళలాడింది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## మల్కాజిగిరి వినాయక్ నగర్‌లో అంగరంగ వైభవంగా దేవి నవరాత్రి పూజలు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;



మల్కాజిగిరి: వినాయక్ నగర్‌లో దేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, అమ్మవారి ఆరాధన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ భక్తులు పెద్ద సంఖ్యలో మండపానికి చేరుకుని దుర్గమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఈరోజు వినాయక్ నగర్‌లోని అమ్మవారి మండపాన్ని స్థానిక రిపోర్టర్లు హరికృష్ణ యాదవ్, భిక్షపతి, శివ యాదవ్, మహేష్ గౌడ్, దొంతి నవీన్ సాగర్ సందర్శించారు. అనంతరం దుర్గమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలతో వినాయక్ నగర్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## నస్కల్ గ్రామంలో బతుకమ్మ సంబరాలు

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ శశికళ ఆనంద్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;





తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పరిగి మున్సిపల్ పరిధిలోని నస్కల్ గ్రామంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.శశికళ ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బతుకమ్మ సంబరాల అనంతరం ఆడబిడ్డలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో గౌరమ్మను పూజించిన ఆడబిడ్డల జీవితాల్లో సద్దుల బతుకమ్మ పండుగ సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా పండుగ వేళ ఇంటింటా ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని కోరారు. ప్రజలందరూ ఈ పండుగలను భక్తిశ్రద్ధలతో, సంతోషంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.

## మంద భవాని జగన్ అధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;)









తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని అంబర్ నగర్‌లో మహిళలు ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మంద భవాని జగన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకున్నారు.రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసి జరుపుకోవడం ఆనందాన్ని కలిగించింది. ఈ కార్యక్రమంలో మంద రాజేశ్వరి, మంద భవాని మురళి ఆమంచ స్వరూప రాజమణి ,పావని, మంగ,రాజమణి, వేముల శ్వేత, లాలు, గాయత్రి, మమత, భాయ్, సుధారాణి, స్నేహిత , వేముల అశ్విత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత బౌసింగ్ నాయక్ అకాల మృతి చాలా బాధాకరం

### పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎల్పటి అశోక్ కుమార్



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;
చౌడాపూర్ మండలంలోని గోగ్యానాయక్ తండా గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పెద్ద బౌసింగ్ నాయక్ అకాల మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది అని ఎల్పటి అశోక్ కుమార్ అన్నారు.పార్టీ కోసం, గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన వారి మరణవార్త తెలియగానే గ్రామస్తులు, నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు.వారి అంత్యక్రియల కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టి సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాం నాయక్,గోగ్యానాయక్ తండా సర్పంచ్ భాస్కర్ నాయక్,వాల్యా నాయక్ తండా సర్పంచ్ నరసింహ నాయక్,ఆత్మా కమిటీ డైరెక్టర్ వెంకటయ్య గౌడ్, సలీం, ప్రముఖ న్యాయవాది గోపాల్ నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బిచ్చు సంఘివీర్ జన్మదిన వేడుకలు



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;
బిచ్చు సంఘివీర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బిచ్చు సంఘివీర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. భగవంతుని ఆశీస్సులు ఆయనపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పోకల నాగేందర్, మంద మురళి, సురేష్ రావు, లింగమయ్య యాదవ్, బాలకృష్ణ గౌడ్, అంజయ్య, సుధాకర్ రావు, కాసుల సురేందర్ రావు, మడిపల్లి శంకర్, నరసింహ గౌడ్, సత్యనారాయణ, వి.ఎస్. రాజు తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ ప్రజలకు మున్సిపాలిటీ చైర్మన్ బసవప్ప బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;




షాద్‌నగర్ పట్టణ ప్రజలందరికీ మున్సిపాలిటీ చైర్మన్ బసవప్ప బతుకమ్మ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు ఘనంగా తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన రాష్ట్ర సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలు.మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఎంతో వైభవంగా నిర్వహించుకున్నారని తెలిపారు. నేటితో బతుకమ్మ వేడుకలు ముగియనున్న నేపథ్యంలో షాద్‌నగర్ నియోజకవర్గ. పట్టణ. మహిళలందరికీ, అలాగే రాష్ట్ర ప్రజలకి ఆయన బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. 20వ తేదీ మంగళవారం ఘనంగా జరుపుకోబోయే విజయదశమి (దసరా) పండుగను పురస్కరించుకుని ప్రత్యేకంగా షాద్ నగర్ పట్టణ ప్రజలందరికీ మున్సిపాలిటీ తరఫున. ప్రతిక్షణం ప్రజల కోసం పనిచేసే 95 న్యూస్ తరఫున ప్రజలకు హృదయపూర్వక దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చైర్మన్ బసవప్ప పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు, సిరిసంపదలు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు పద్మారావు గౌడ్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;





సికింద్రాబాద్ అడ్డగుట్ట లోని పహాడీ హనుమాన్ దేవాలయం వద్ద ఆదివారం రాత్రి జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ పాల్గొని సందడి చేశారు.పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పద్మారావు గౌడ్ బతుకమ్మ ఆడి అందరినీ హుషారెత్తించారు. మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్, పహాడీ హనుమాన్ డెవలప్మెంట్ కమిటీ ఛైర్మన్ నక్క మధుసూదన్ రావు తో పాటు మహిళా నేతలు పాల్గొన్నారు.

## భాస్కర ఫౌండేషన్ ద్వారా సత్సంగం: డాక్టర్ భాస్కర యోగి




ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;
హిందూ ధార్మిక సమితి ద్వారా హిందూ ధర్మా ప్రవచనాలు మన సనాతన సంస్కృతిని జీవన విధానాన్ని నైతిక విలువలను పెంపొందించడానికి ఎంతో తోడు పడతాయని డాక్టర్ భాస్కర యోగి అన్నారు. పరిగి మండలం ఖుదావంద్ పూర్ గ్రామంలో దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా భాస్కర ఫౌండేషన్ ద్వారా డాక్టర్ భాస్కర యోగి హిందూ ధార్మిక సమితి ప్రవచనాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడె యాదయ్య,ఉప సర్పంచ్ నర్సింలు,వార్డు మెంబర్ యాదయ్య, రామచంద్రయ్య,కావలి పద్మమ్మ,అంజి,మాజీ సర్పంచులు గ్రామ యువకులు వివిధ పార్టీ నాయకులు,హిందూ ధార్మిక సమితి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా శారీరక మానసిక దృఢత్వం పెరుగుతుంది

### గ్రామ సర్పంచ్ మోడే యాదయ్య

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;



పరిగి మండలం ఖుదావంద్ పూర్ గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ మోడే.యాదయ్య,గ్రామ క్రీడాకారులు ,గ్రామస్తులతో కలిసి టాస్ వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మోడే యాదయ్య మాట్లాడుతూ... గ్రామాల్లో పండుగ వేళ క్రీడా పోటీలు నిర్వహించడం శుభ పరిణామం అని అన్నారు.ఈక్రీడల ద్వారా మానసిక శారీరక దృఢత్వంతో పాటు మంచి స్నేహభావం పెరుగుతుందని తెలిపారు.సామాజిక సేవ భావాలు అలవడతాయని అన్నారు.ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింలు, వార్డు మెంబర్ యాదయ్య, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ అభ్యర్థి గా ఎట్ట మల్లికార్జున



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;
బుచ్చిరెడ్డిపాలెంమున్సిపాలి టీఎనిమిదవ వార్డు నుండి సిపిఎం పార్టీ తరఫున చల్ల కొలుసు మల్లికార్జునరావు పోటీ చేయుచున్నారు. ఆదివారం నాడు ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ తరపున ఎనిమిదవ వార్డు పరిసరాల్లో తాము అనేక సమస్యలపై పోరాటాలు చేసామన్నారు. నిరంతరం ఈ ప్రాంతంలో ఉన్న నివాసితుల సమస్యలపై పోరాటాలు చేస్తూనే ఉన్నామని అందువలన తమ పార్టీ ఇక్కడ నుండి పోటీ చేయాలని తీర్మానం చేయడంతో పోటీ చేస్తున్నామని తెలిపారు. తాము ఎన్నికల్లో గెలిచిన ఓడిన నిరంతరం ప్రజల సమస్యలపై పని చేస్తూనే ఉంటామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జొన్నలగడ్డ వెంకమ రాజు, గండవరపు శ్రీనివాసులు, తంబి రమణయ్య, తంబి రమణయ్య, షేక్ జానీ బాషా, మద్దిశేటి సురేష్, గరికపాటి సురేష్ తాటిపోయి నారాయణ, కొమ్మి శ్రీనివాసులు, దాసరి రాధాకృష్ణయ్య సిఐటియు కార్మికులు పాల్గొన్నారు

## అంగడి చిట్టెంపల్లి గ్రామంలో బతుకమ్మ సంబరాలు



### గ్రామ సర్పంచ్ ఎన్. యాదవ రెడ్డి

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18;
పూడూరు మండలం అంగడి చిట్టెంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ యాదవ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో ఘనంగా నిర్వహించినారు.గ్రామ యువకులు జడ కొప్పుల ఆటలతో అలరించారు.మహిళలు తీరోక పూలు తెచ్చి బతుకమ్మను పేర్చి ఆనంద ఉత్సవాలతో మధ్యలో బతుకమ్మ పెట్టి చుట్టూ పాటలు పాడుకుంటూ గ్రామ మహిళలు సంతోష పడ్డారు.సంప్రదాయ దుస్తులతో

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం:దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

- కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదు అబద్ధాల దగాపాలన
- 420 హామీలు ఎగ్గొట్టిన చార్ సౌ బీస్ కాంగ్రెస్ ప్రభుత్వం
- హామీలు అమలయ్యే వరకు ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ రాజీలేని పోరాటం



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మండిపడ్డారు.ఆదివారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గుడిపల్లి మండల కేంద్రానికి చెందిన యువకులు పలువురు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను ఎగ్గొట్టి, అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదని, ఇది 'దగాపాలన' అని విమర్శించారు.ప్రభుత్వం అమలు చేయని హామీల కారణంగా వివిధ వర్గాల ప్రజలకు చెల్లించాల్సిన బకాయిలను రమావత్ రవీంద్ర కుమార్ వివరించారు.18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఈ లెక్కన ఒక్కో మహిళకు రూ.85,000 బకాయి పడిందన్నారు. కళ్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. దేవరకొండ నియోజకవర్గంలో ఇప్పటికే చెక్కులు పొందిన సుమారు 5,000 మంది ఆడబిడ్డలకు తులం బంగారం బకాయి ఉందన్నారు.అర్హులైన మహిళా విద్యార్థినులకు ఉచిత స్కూటర్లు ఇస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని అన్నారు.ఎకరానికి రూ.15,000 రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి, పాత పథకం కింద అందాల్సిన మొత్తాన్ని కూడా సక్రమంగా ఇవ్వడం లేదని ఆరోపించారు. నాలుగు ఎకరాల రైతుకు రైతు భరోసా రూపంలోనే దాదాపు రూ.1,02,000 బకాయి ఉందన్నారు. రుణమాఫీ విషయంలోనూ రూ.2 లక్షల పూర్తి రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేశారని విమర్శించారు.వడ్ల కొనుగోలుపై క్వింటాలుకు రూ.500 బోనస్ అన్ని రకాల ధాన్యానికి ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఎకరానికి రూ.12,500 చొప్పున గత ఆరు పంటలకు కలిపి రైతుకు రూ.75,000 వరకు బోనస్ బకాయి ఉందన్నారు.వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులకు ఇస్తున్న రూ.2,000 పింఛన్‌ను రూ.4,000కు పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదని అన్నారు. పెంచాల్సిన రూ.2,000 చొప్పున ఒక్కో లబ్ధిదారునికి రూ.68,000 బకాయి పడిందన్నారు. దివ్యాంగులకు రూ.6,000 పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఒక్కో దివ్యాంగుడికి రూ.66,000 బకాయి ఉందన్నారు.వ్యవసాయ, ఉపాధి కూలీలకు ఏడాదికి రూ.12,000 ఇస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో రెండేళ్లకు రూ.24,000 చొప్పున బకాయి ఉందన్నారు. ఆటో డ్రైవర్లకు కూడా ఏడాదికి రూ.12,000 చొప్పున రెండేళ్లకు రూ.24,000 ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు.విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డుల హామీని అమలు చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న దాదాపు రూ.12,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగులకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, ఈ లెక్కన ఒక్కో నిరుద్యోగికి రూ.1,36,000 బకాయి



పడిందన్నారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు.ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పేదలకు ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయకుండా రూ.5 నుంచి రూ.6 లక్షల వరకు అప్పుల భారాన్ని మోపుతున్నారని ఆరోపించారు. ఉద్యోగులకు 6 డీఏలు, పీఆర్సీ అమలు చేయకుండా అప్పుల సాకుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.
రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, కార్మికులు, ఆటో డ్రైవర్లు ఇలా ప్రతి వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయడంతో పాటు ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే వరకు, హామీలు పూర్తిస్థాయిలో అమలు అయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజాక్షేత్రంలో రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని రమావత్ రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్లుగురి వల్లపు రెడ్డి, స్థానిక సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునగాల అంజి రెడ్డి, అర్వపల్లి నర్సింహ, తోటకూరి పరమేష్,సర్పంచులు రైనబోయిన శ్రీను,రాజేందర్ రెడ్డి,బొడ్డుపల్లి మహేందర్,ఎర్ర యాదగిరి,ఎర్ర వంశీ,నాగరాజు,రమేష్,సైదులు, గిరి,రాంబాబు, శివ కుమార్,తదితరులు ఉన్నారు,
పార్టీలో చేరిన వారు ఎర్ర నరేందర్, వట్టేపు సైదులు, వట్టేపు గిరి, ఎర్ర ఉదయ్, చంటి,మహేష్,ఆకాష్, నర్సింహ,పవన్,తదితరులు ఉన్నారు.

# మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేయాలిమంత్రి అజారుద్దీన్‌ను కోరిన ఎమ్మెల్యే బాలునాయక్

## నాలుగు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు



దేవరకొండ నియోజకవర్గంలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు మంజూరు చేయాలని మంత్రి అజారుద్దీన్‌ను కోరిన ఎమ్మెల్యే బాలునాయక్
దేవరకొండ నియోజకవర్గంలోని ముస్లిం, క్రైస్తవ మైనారిటీల సామాజిక, సాంస్కృతిక అవసరాలను తీర్చేందుకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదివారం మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.
దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మైనారిటీల కోసం దేవరకొండ, చింతపల్లి, డిండి ప్రాంతాల్లో ఒక్కో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.50 లక్షల చొప్పున మొత్తం రూ.1.50 కోట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు అదేవిధంగా దేవరకొండలో క్రైస్తవ మైనారిటీల కోసం ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.75 లక్షలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నాలుగు నిర్మాణాలకు కలిపి మొత్తం రూ.2.25 కోట్ల నిధులు అవసరమవుతాయని వివరించారు.మైనారిటీ వర్గాల ప్రజలు సమావేశాలు నిర్వహించుకోవడానికి, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడానికి విద్యా సంబంధిత కార్యక్రమాలు నిర్వహించడానికి కమ్యూనిటీ హాళ్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే బాలునాయక్ పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో తగిన వసతులు కల్పించడం ద్వారా మైనారిటీ వర్గాల అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించవచ్చని వివరించారు.దేవరకొండ నియోజకవర్గంలోని మైనారిటీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదిత కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా త్వరితగతిన మంజూరు చేసి, నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను ఎమ్మెల్యే బాలునాయక్ కోరారు

# దుర్గాష్టమి సందర్భంగా వేయి స్తంభాల ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

- దుర్గాదేవిగా రుద్రేశ్వరి.. శాకాంబరి దేవిగా అమ్మవారి దర్శనం

చారిత్రక శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో శ్రీ రుద్రేశ్వరి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం అమ్మవారిని దుర్గాదేవిగా, మధ్యాహ్నం వివిధ రకాల కూరగాయలతో శాకాంబరి దేవిగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం నిత్యాహ్నిక కార్యక్రమాల అనంతరం నవదుర్గార్చనలు, దేవ్యథర్వశీర్ష పారాయణం, సహస్రనామ పారాయణం, లక్ష్మీనారాయణ హృదయ పారాయణం, మహావిద్యా పారాయణాలు, సుందరకాండ పారాయణం నిర్వహించారు. అనంతరం కోన శ్రీకర్ దంపతులు సమర్పించిన బెండకాయ, దొండకాయ, కాకరకాయ, టమాటా, వంకాయ, క్యారెట్, పాలకూర, చుక్కకూర, కొత్తిమీర, పుదీనా, సొరకాయలు, రాచగుమ్మడి, నిమ్మకాయలు తదితర కూరగాయలతో అమ్మవారిని శాకాంబరి దేవిగా అలంకరించారు.పురాణాల ప్రకారం దుర్గముడు అనే రాక్షసుడిని అమ్మవారు సంహరించిన పవిత్ర దినం కావడంతో అష్టమిని దుర్గాష్టమిగా జరుపుకుంటారని అర్చకులు




తెలిపారు.ఆదిపరాశక్తి సమస్త సృష్టికి మూలమని, అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సకల ఐశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసమని పేర్కొన్నారు.దుర్గాష్టమి సందర్భంగా యాగశాలలో శ్రీ లక్ష్మీ, దుర్గ, సరస్వతీ దేవతల సమేతంగా 18 అధ్యాయాలతో మహా చండీయాగం నిర్వహించారు. అనంతరం సద్దుల బతుకమ్మను పల్లకిలో ప్రతిష్ఠించి, రుద్రేశ్వరి దేవిని అశ్వవాహనంపై పల్లకీ సేవగా ఊరేగించారు.ఆలయంలో నిర్వహించిన నిత్యాన్నదాన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.అన్నదాన కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకుడు పులి రజినీకాంత్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు చొల్లేటి కృష్ణమాచారి, గంగపుత్ర సంఘం నాయకుడు గరిగ అశోక్, ఉత్సవ సమితి ఉపాధ్యక్షుడు పల్లం రమేష్, మాడిశెట్టి వరుణ్ తదితరులు పాల్గొని సేవలందించారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, గంగు మణికంఠ శర్మ, భరత్ శర్మ వైదిక కార్యక్రమాలను నిర్వహించగా, ఆలయ ఈవో డి. అనిల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# అధిష్టానం ఆదేశిస్తే జనసేన పార్టీ తరపున జడ్పిటిసిగా నేను పోటీకి సిద్ధం

- ఎస్సీ రిజర్వుడ్ స్థానంలో సీట్లు ఇవ్వటం గొప్ప కాదు
- జనరల్ స్థానాల్లో ఎస్సీ సామాజిక వర్గం నుండి పోటీలో ఉంచాలి
- ఎస్సీల మీద ఉన్న చిత్తశుద్ధి నిరూపించుకోవాలి నల్లి నాగరాజు



ప్రజా సమస్యలపై పోరాటం, సేవా కార్యక్రమాలతో కొనసాగుతున్న ప్రజా నాయకుడు నల్లి నాగరాజు ప్రస్థానం జనరల్ కేటగిరీకి కేటాయించిన జెడ్పీటీసీ స్థానంలో దళిత సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడు నల్లి నాగరాజు పోటీకి సిద్ధమవుతున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున ఎంపీటీసీగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందినప్పటికీ, నిరంతరం ప్రజా సమస్యలపై తన కార్యకలాపాలను కొనసాగిస్తూ ప్రజల్లో ఉన్నారు. నల్లి నాగరాజు గత కొంతకాలంగా కులమతాలకు అతీతంగా వివిధ ప్రజా సమస్యలపై స్పందిస్తూ బాధితుల తరఫున అధికారులను ప్రశ్నిస్తూ స్థానికంగా అన్యాయం, ప్రజా సమస్యలు ఎదురైన సందర్భాల్లో వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేయడం ద్వారా ప్రజా సమస్యలపై తనదైన ముద్ర వేసుకున్నారు.

### కరోనా సమయంలో సేవా కార్యక్రమాలు

కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో ఆహారం కోసం ఎవరు ఇబ్బంది పడినా తాను ఆహారం అందజేసిన వీడియోలు సోషల్ మీడియా వేదికగా చెప్పి అనేక మందికి ఆహారం అందించారు. హోటళ్లు లేక తినడానికి ఫుడ్ దొరకని టైమ్‌లో అనేక మందికి ఆహారం ప్యాకెట్లను పంపిణీ చేయడంతో పాటు కాయగూరలు నిత్యావసరాలు కూడా అందించి ప్రజాసేవలో తన నిబద్ధతను చాటుకున్నారు.
అనేక సార్లు రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి సేవే లక్ష్యంగా కష్టకాలంలో రాజకీయాలకు అతీతంగా చేపట్టిన ఈ సేవా కార్యక్రమాలు స్థానికంగా గుర్తింపు పొందాయి.

### పౌర హక్కుల పరిరక్షణలో భాగస్వామ్యం



కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ పశ్చిమ గోదావరి జిల్లా ప్రతినిధిగా నాగరాజు ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, పౌర సమస్యలకు సంబంధించిన అంశాలపై పనిచేశారు. ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలు, హక్కుల విషయంలో సమస్యలు తలెత్తినప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేశారు.

### మాల మహానాడు నాయకుడిగా ఉద్యమాలు

మాల మహానాడు నాయకుడిగా సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కులకు సంబంధించిన పలు ఉద్యమాల్లో నాగరాజు పాల్గొన్నారు. కులపరమైన సమస్యలతో పాటు సామాజిక న్యాయం, ప్రజా హక్కులకు సంబంధించిన విస్తృత అంశాలపై కూడా ఉద్యమాలు నిర్వహించినట్లు ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.
జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై పోరాటం
జర్నలిస్టుగా కూడా నల్లి నాగరాజు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల సమస్యలు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు, అధికారుల దృష్టికి వెళ్లాల్సిన సమస్యలను వార్తల రూపంలో వెలుగులోకి తీసుకువస్తున్నారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పరిష్కారం కోసం కూడా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

### గత ఓటమి తర్వాతా కొనసాగిన ప్రజా ప్రస్థానం

గత స్థానిక ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున ఎంపీటీసీగా పోటీ చేసిన నాగరాజు స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. అయితే ఎన్నికల ఫలితాల అనంతరం కూడా ప్రజా కార్యక్రమాలకు దూరం కాకుండా సామాజిక, పౌర హక్కుల, ప్రజా సమస్యల అంశాలపై తన కార్యకలాపాలను కొనసాగించారు. "గత ఎన్నికల్లో ఎదురైన ఫలితం తన ప్రజా ప్రయాణానికి ముగింపు కాదని, ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేస్తూ ఉండటమే తన లక్ష్యమని" నల్లి నాగరాజు పేర్కొన్నారు.
ప్రస్తుతం జనరల్ జెడ్పీటీసీ స్థానంలో పోటీకి సిద్ధమవుతున్న నేపథ్యంలో గతంలో ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాలు, సామాజిక ఉద్యమాలు, జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై చేసిన కృషి చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా జనరల్ స్థానంలో దళిత సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడు పోటీకి రావడం స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తిని కలిగిస్తోంది. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించే నాయకత్వానికి ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో నల్లి నాగరాజు జెడ్పీటీసీ అభ్యర్థిత్వం స్థానిక రాజకీయాల్లో ఎలాంటి ప్రభావం చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# రైస్ మిల్లు కూలీల వేతనాలు అల వెన్సులు పెంచాలని

## టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల దేశపతి డిమాండ్ చేస్తూ కోరినారు

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న డ్రైవర్లు, దినసరి కూలీల వేతనాలు, అలవెన్సులు పెంచాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి రైస్ మిల్లుల యాజమాన్యాలను కోరారు.
ఆదివారం హుజూర్‌నగర్ మార్కెట్ యార్డులో తురక రమేష్ అధ్యక్షతన నిర్వహించిన రైస్ మిల్లు కార్మికుల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రైస్ మిల్లు డ్రైవర్ల రెండేళ్ల వేతన ఒప్పందం ఈ నెల 31వ తేదీతో ముగియనుండగా, దినసరి కూలీల ఒప్పందం డిసెంబర్ 31తో ముగియనుందని తెలిపారు.
రెండేళ్లకోసారి వేతనాలు, అలవెన్సులు పెంచాల్సి ఉన్నందున కార్మికులందరూ చర్చించి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల ద్వారా యాజమాన్యాలకు తమ కోర్కెల వినతిపత్రం అందించాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించినట్లు పేర్కొన్నారు.
ప్రస్తుతం కిలో బియ్యం ధర రూ.40 నుంచి రూ.80 వరకు పెరిగిందని, వంటనూనెతో పాటు ఇతర నిత్యావసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరిగాయని రోషపతి అన్నారు. ధరల పెరుగుదలతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. యాజమాన్యాలు స్పందించి కార్మికుల వేతనాలు, అలవెన్సుల పెంపు సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు రావాలని కోరారు.
ఈ సమావేశంలో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గుండెబోయిన వెంకన్న యాదవ్, కంకణాల రామయ్య, తురక రమేష్, వెంకన్న, స్వరూప, నాగమణి, నాగరాజు, శ్రీనివాస్, జానకిరావు తదితరులు పాల్గొన్నారు.
ఇట్లు,
టీఎన్‌టీయూసీ, హుజూర్‌నగర్

# దసరా వేళ పాలపిట్టను బంధిస్తే కఠిన చర్యలు..!

## పాలపిట్టను పట్టుకోవడం, బోనులో బంధించడం,హింసించడం చట్టవిరుద్ధం

## పోలీస్,అటవీ శాఖల సంయుక్త హెచ్చరిక



రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ దసరా పండుగ సందర్భంగా పాలపిట్టను దర్శించుకోవాలనే సంప్రదాయం పేరుతో వన్యపక్షులను పట్టుకోవడం, బోనుల్లో బంధించడం,హింసించడం లేదా వేటాడడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్,అటవీ శాఖల అధికారులు హెచ్చరించారు.
పండుగ వేళ ప్రజలు వన్యప్రాణుల సంరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.
పాలపిట్ట (ఇండియన్ రోలర్) వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 కింద రక్షణ పొందుతున్న వన్యపక్షి అని అధికారులు తెలిపారు.పక్షులను పట్టుకోవడం,బంధించడం, వేటాడడం వంటి చర్యలు చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.దసరా పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో పాటు ప్రకృతిని,వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అధికారులు సూచించారు. పాలపిట్టను బంధించకుండా,స్వేచ్ఛగా విహరించనిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఎక్కడైనా గాయపడిన లేదా బంధించబడిన వన్యపక్షులు కనిపిస్తే వెంటనే సంబంధిత అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ మేరకు రంగారెడ్డి జిల్లా అటవీ అధికారి శ్రీ శివ ఆశీష్ సింగ్,ఐఎఫ్ఎస్,ఆమనగల్ అటవీ క్షేత్రాధికారి, షాద్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సమాచారం అందించాల్సిన నంబర్లు: అటవీ క్షేత్రాధికారి, ఆమనగల్: 9490424244సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, షాద్‌నగర్: 8712663320

# .పోలవరం జెడ్పీటీసీ రేసులో మడకం లక్ష్మి.. కూటమి తరఫున దక్కే అవకాశం?

**•2019 ఎన్నికల్లో పార్టీ ఆదేశాలతో త్యాగం చేసిన టీడీపీ నాయకురాలు**



ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం , పోలవరం జెడ్పీటీసీ స్థానానికి కూటమి తరఫున పోటీ చేసే అభ్యర్థి రేసులో తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రముఖ ఆదివాసీ మహిళా నేత మడకం లక్ష్మి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆమెకు ఈ అవకాశం దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి, గత 2019 జెడ్పీటీసీ ఎన్నికల సమయంలో అనివార్య పరిస్థితుల్లో రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేసినప్పటికీ.. పార్టీ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆమె అప్పట్లో పోటీ నుంచి గౌరవప్రదంగా విరమించుకున్నారు. పార్టీ అధినేత మాటను గౌరవించి వెనక్కి తగ్గిన ఆమె, అప్పటి నుంచి పార్టీ కోసం అవార్నిశలూ శ్రమిస్తూనే ఉన్నారు, ప్రజల్లో సేవలందిస్తూ.. పార్టీ కోసం నిరంతరం శ్రమ, ఒక ఆదివాసీ బిడ్డగా మడకం లక్ష్మి స్థానికంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటున్నారు, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సైతం వెన్నంటి నిలిచి, కేడర్‌ను సమన్వయం చేయడంలో ఆమె ముందున్నారు. క్షేత్రస్థాయిలో ఆమెకున్న ప్రజాదరణ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతోంది, అధిష్టానం పరిశీలన.. పుష్కలంగా అవకాశాలు, పార్టీ కోసం గతంలో ఆమె చేసిన త్యాగాన్ని, సేవలను గుర్తించిన రాష్ట్ర స్థాయి మహిళా నేత ఒకరు ఆమెకు గట్టి మద్దతుగా నిలుస్తున్నారు, హైకమాండ్‌లో సదరు రాష్ట్ర మహిళా నేతకు గట్టి పట్టు ఉండటంతో, మడకం లక్ష్మికి ఈసారి కూటమి తరఫున పోలవరం జెడ్పీటీసీ టికెట్ దక్కే అవకాశం అత్యంత పుష్కలంగా ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో బలంగా చర్చ జరుగుతోంది. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# పేరుపాలెం నార్త్ సర్పంచ్ బరిలో ఇంజేటి కుమార్ స్వామి

**స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధం**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మొగల్తూరు మండలం పేరుపాలెం నార్త్ గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు ఇంజేటి కుమార్ స్వామి స్వతంత్ర అభ్యర్థిగా ముందుకు వచ్చారు. గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సందడి మొదలవుతున్న తరుణంలో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవనున్నట్లు ప్రకటించడం స్థానికంగా ఆసక్తికరంగా మారింది.

**గ్రామాభివృద్ధే లక్ష్యంగా..**

గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి అంశాలు సర్పంచ్ ఎన్నికల్లో కీలకం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఇంజేటి కుమార్ స్వామి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంతో గ్రామంలో ఎన్నికల వాతావరణం నెలకొంటోంది.

**ఓటర్ల తీర్పుపై ఆసక్తి**

పేరుపాలెం నార్త్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల మధ్య ఎలాంటి పోటీ నెలకొంటుంది? గ్రామ ఓటర్లు ఎవరికి మద్దతు పలుకుతారు? స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న ఇంజేటి కుమార్ స్వామికి ప్రజల నుంచి ఎలాంటి స్పందన లభిస్తుంది? అన్న అంశాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

# డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ ను ఘనంగా సత్కరించిన ముటుకూరు ఏ ఈ ఎల్ సి సంఘం



దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో ఆదివారం ఆంధ్ర ఇవాంజలికల్ క్రీస్తు లూథరన్ దేవాలయం నందు మహాత్మా గాంధీ జాతీయ శాంతి అవార్డు గ్రహీత డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ ను ఏ ఈ ఎల్ సి సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

ఈ సందర్భంగా సంఘ కాపరి ,వెస్ట్ గుంటూరు సినడ్ పల్నాడు ఫీల్డ్ ఎక్స్ యాక్టింగ్ బిషప్, కటికల యేసుదానం మరియమ్మ లు మాట్లాడుతూ.. డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ ది.11-10-2026 న మార్కాపురం జిల్లా ప్రెస్ క్లబ్ లో మహాత్మా గాంధీ జాతీయ శాంతి అవార్డు తీసుకోవడం జరిగిందని, అట్టడుగు వర్గాలైన ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ పేద ప్రజలకు అనాధలకు స్వచ్ఛందంగా గత 20 సంవత్సరముల నుండి ఆయన అందిస్తున్న సేవలకు గాను గ్లోబల్ హెల్త్ ఫౌండేషన్ వారు ఈ అవార్డును ఆయనకు అందజేయటం జరిగిందని, ఆయన అవార్డు తీసుకోవడం సంఘానికి గర్వకారణం అని ఒకపక్క సామాజికంగా మరోపక్క ఆధ్యాత్మికంగా పేదలకు స్వచ్ఛందంగా సేవలు అందించటం పట్ల ఆయనకు గతంలో కూడా అనేకమైన అవార్డులు రావడం జరిగిందని, భవిష్యత్తులో మరెన్నో అవార్డులు తీసుకోవాలని ఇంకా మెరుగైన సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. చర్చి డెలిగేట్ మాచర్ల యేసయ్య, సీనియర్ డెలిగేట్ మాచర్ల సామేలు , ముటుకూరు జడ్పీ హైస్కూల్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కుక్కమూడి మరియదాసు, పిసిసి మెంబర్ పులిమెల అచ్చయ్య, మాచర్ల చిన్న రోశయ్య, మాచర్ల ఆనందరావు, మాచర్ల వసంత్ మాట్లాడి ప్రసాద్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ శాలువాలతో ఘనంగా సత్కరించిన ఏ ఎల్ సి సంఘం అంతటికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల సంతోషంగా ఉందని సమాజంలో మరింత సేవలు అందించటానికి నాలో ఉత్సాహాన్ని కలిగించిందని ,మరింత బాధ్యతను పెంచిందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పీసీసీలు సంఘ పెద్దలు, పురుషులు,స్త్రీల సమాజం తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చిలో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**•27 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోస్వాధీనం**

**•చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**•సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణారెడ్డి.**



బుచ్చిరెడ్డిపాలెం: పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ లక్ష్యంగా బుచ్చిరెడ్డిపాలెం పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.సీఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్సై ఉమాశంకర్,ఆధ్వర్యంలోబుచ్చిరెడ్డిపాలెం తన సిబ్బంది కలిసి పట్టణంలోని కాశీపాలెం, పీర్లసావిటి ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి తనిఖీలు చేపట్టారు. వాహనాల పత్రాలను పరిశీలించి, సరైన పత్రాలు లేని 27 ద్విచక్ర వాహనాలతో పాటు ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు ఆపరేషన్ త్రిశూల్పై పోలీసులు అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల బారినపడి యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు.ప్రస్తుతం పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు సంయమనం పాటించాలని, రెచ్చగొట్టే ప్రచారాలకు దూరంగా ఉండాలని పోలీసులు కోరారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా ఉపేక్షించేది లేదని, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ తనిఖీల్లో కొడవలూరు సీఐ దుర్గాప్రసాద్‌తో పాటు కొడవలూరు, విడవలూరు, తోటపల్లిగూడూరు ఎస్ఐలు, ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# నరసాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా కొత్తపల్లి శైలజ నామినేషన్



నరసాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా కూటమి తరఫున మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ భార్య కొత్తపల్లి శైలజ నామినేషన్ సమర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి సంబంధించి ఆమె మధ్యాహ్నం తన నివాసం నుంచి బయలుదేరి ర్యాలీ గా అభిమానులతో మున్సిపల్ కార్యాలయం లో ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు నామినేషన్ దాఖలు చేయడంతో నరసాపురం రాజకీయాల్లో ఎన్నికల సందడి నెలకొంది. కూటమి అభ్యర్థిగా కొత్తపల్లి శైలజ బరిలోకి దిగడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోండి - ఎస్ఐ సుధీర్



ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి.ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు భీమడోలు సీఐ శ్రీకృష్ణ ఆధ్వర్యంలో ద్వారకా తిరుమల ఎస్ఐ. టి సుధీర్ గ్రామంలో ప్రత్యేక అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... రానున్న లోకల్ బాడీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలందరూ ఎలాంటి భయాందోళనలు లేకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికల కోసం గ్రామాల్లో వర్గాలుగా విడిపోయి వైషమ్యాలు పెంచుకోవద్దని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిబంధనలు ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు భంగం కలిగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై, ట్రబుల్ మేకర్లపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎవరి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటేయాలని, పోలీస్ శాఖ పూర్తి భద్రత కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో

# శ్రీ దుర్గా దేవిగా దర్శనమిచ్చిన కుంకుళ్లమ్మ



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఉపాలయమైన శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో ఎనిమిదవ రోజైన ఆదివారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బంగారు ఆభరణాలతో, పట్టు వస్త్రాలతో మెరిసిపోతున్న అమ్మవారిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు తరలివచ్చారు. ఆలయ వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య కుంకుమ పూజలు, లక్ష్మీ స్తోత్ర పారాయణం, చండీ హోమం శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణంలో భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# అకాల వర్షం.. నేలమట్టమైన వరి పంట.

**- రాత్రికి రాత్రే తుడిచిపెట్టుకుపోయిన రైతు కష్టం.**

**- ఆదుకోవాలని ప్రభుత్వం, అధికారులకు విజ్ఞప్తి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండల వ్యాప్తంగా శనివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. ఆకస్మిక ఈదురుగాలులు, వర్షం కారణంగా మండలంలోని పలు గ్రామాలు, దిగువ ప్రాంతాల్లో రైతులు ఎంతో ఆశగా పెంచుకున్న వరి పంట తీవ్రంగా నష్టపోయింది. చేతికి వచ్చిన పంట నేలకొరగడంతో రైతులకు భారీగా ఆర్థిక నష్టం వాటిల్లింది. ఈదురుగాలుల ధాటికి వందలాది ఎకరాల్లో పిలకదశ నుంచి పొట్ట దశకు, అలాగే కోత దశకు వచ్చిన వరి పైర్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. వర్షపు నీరు చేన్లలో చేరడంతో పంట తడిసి ముద్దయి కుళ్ళిపోయే ప్రమాదం ఉందని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**- కన్నీరు మున్నీరవుతున్న అన్నదాతలు:**

విత్తనాలు వేసిన నాటి నుండి ఎరువులు, పురుగుమందుల వేలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టామని, తీరా పంట చేతికి వచ్చే సమయంలో దేవుడు కన్నుకుట్టాడని రైతులు వాపోతున్నారు. ఆకస్మిక వర్షంతో... పడ్డ శ్రమ అంతా బూడిదలో పోసిన పన్నీరైందని, అసలు పెట్టుబడి కూడా వచ్చేలా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించాలి:**

మండల వ్యాప్తంగా దెబ్బతిన్న పంట పొలాలను అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, పంట నష్టాన్ని అంచనా వేసి తమకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలని రైతాంగం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది. లేనిపక్షంలో అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్థికంగా కోలుకోవడం కష్టమవుతుందని ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రెస్ అకాడమీ చైర్మన్, ఏపియూడబ్ల్యూజే నాయకులు

ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎస్.ఎన్. మీరా కుమార్తె వివాహ వేడుకలు ఆదివారం గుంటూరు లో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి. సుబ్బారావు మరియు నాయకులు, మిత్రులు పాల్గొన్నారు.



# ఉప్పుటేరు అటవీ భూముల్లో హెచ్చరిక బోర్డుల తొలగింపు!

- 26 ఎకరాల భూమికి రక్షణ ఏదీ?
- అటవీ భూముల రక్షణలో నిర్లక్ష్యమా?
- బోర్డులు తొలగించడంపై అనుమానాలు ఎన్నో!
- వర్షం పడగానే బోర్డులు మాయం
- ఆక్రమణల ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందించాలి



ఉప్పుటేరు అటవీ భూముల పరిరక్షణపై మరోసారి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లా,వాకాడు మండలం నిడిగుర్తి పంచాయతీ పరిధిలోని వల్లమేడు సమీపంలో అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు తొలగించబడినట్లు సమాచారం. 26 ఎకరాల అటవీ భూమిని గుర్తించి అధికారులు ఏర్పాటు చేసిన బోర్డులే కనిపించకుండా పోవడంపై గ్రామస్థులు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఎండల్లో ఏర్పాటు చేసిన బోర్డులు వర్షం పడగానే తొలగిపోవడం వెనుక ఆంతర్యమేమిటని గతంలో ఉప్పుటేరు భూములను జేసీబీ,హిటాచీ యంత్రాలతో చదును చేస్తున్నారంటూ గ్రామస్థులు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై గతంలో సోషల్ మీడియాలోవరుస కథనాలు ప్రచురించడంతో స్పందించిన సంబంధిత అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి 856 సర్వే నంబరులో 26 ఎకరాల భూమిని అటవీ శాఖ పరిధిలో ఉన్నట్లు గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసినట్లు కూడా అధికారులు గతంలో వెల్లడించారు. ఐతే ఇప్పుడు బోర్డులు తొలగించిన వారెవరు?అటవీ భూముల్లో అనధికార ప్రవేశం,ఆక్రమణలను నిరోధించేందుకు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు తొలగించబడినట్లు వస్తున్న సమాచారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఆ బోర్డులను ఎవరు తొలగించారు? ఏ కారణంతో తొలగించారు? అధికారుల దృష్టికి ఈ విషయం వచ్చిందా? వచ్చినట్లయితే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ప్రభుత్వ భూముల హద్దులను తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన బోర్డులకే రక్షణ లేకపోతే,గుర్తించిన అటవీ భూమిని ఎలా పరిరక్షిస్తారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.బోర్డులు తొలగించబడినట్లు వచ్చిన సమాచారంపై అటవీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందనీ వర్షంతో బోర్డులు మాయమయ్యాయా? తొలగించారా?ఎండలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు వర్షం పడగానే తొలగించబడినట్లు ప్రచారం జరుగుతుండటంతో గ్రామస్థుల్లో అనుమానాలు మరింత పెరుగుతున్నాయి.అయితే బోర్డులను ఉద్దేశపూర్వకంగా ఎవరు తొలగించారనే విషయం ఇంకా అధికారికంగా నిర్ధారణ కాలేదు.ప్రకృతి కారణంగా అవి దెబ్బతిన్నాయా,ఎవరైనా తొలగించారా అన్నది అధికారులు విచారణ ద్వారా తేల్చాల్సి ఉంది.అటవీ భూముల విషయంలో ఇప్పటికే ఆక్రమణ ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో బోర్డుల తొలగింపు వ్యవహారాన్ని సాధారణ అంశంగా తీసుకోకుండా సమగ్రంగా పరిశీలించాలని స్థానికులు కోరుతు బోర్డులు తొలగించినట్లు నిర్ధారణ అయితే బాధ్యులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గతంలో ఇచ్చిన హామీల అమలు ఏది?అటవీ భూమిని ఆక్రమించినట్లు నిర్ధారణ అయితే భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని రేంజర్ త్రినాథ్ రెడ్డి గతంలో వెల్లడించినట్లు సమాచారం.అయితే బోర్డుల ఏర్పాటు,నోటీసుల జారీ అనంతరం తీసుకున్న చర్యలపై స్పష్టమైన వివరాలు ప్రజలకు తెలియాల్సి ఉంది.అటవీ భూముల్లో చదును పనులు జరిగాయా? భూమి స్వరూపం మారిందా? ఆక్రమణలు ఉన్నట్లు నిర్ధారణ అయిందా? అనే అంశాలపై అధికారులు సమగ్ర నివేదిక వెల్లడించాలని ఉప్పుటేరు అటవీ భూముల పరిరక్షణపై జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.బోర్డుల తొలగింపుపై విచారణ జరిపి,భూమి హద్దులను మరోసారి పరిశీలించి,అటవీ భూమికి శాశ్వత రక్షణ కల్పించాలని సంబంధిత అధికారుల విధుల నిర్వహణపైనా అవసరమైతే విచారణ చేపట్టాలని కోరుతున్నారు.ఇప్పటికే సంయుక్త సర్వే ద్వారా 26 ఎకరాలను అటవీ భూమిగా గుర్తించిన నేపథ్యంలో,ఆ భూమి పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అటవీ శాఖ స్పష్టత ఇవ్వాల్సి అవసరం ఎంతైనా ఉందనీ బోర్డులు ఏర్పాటు చేయడంతోనే బాధ్యత ముగియకుండా,భూమిని కాపాడేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని బోర్డుల తొలగింపు వెనుక వాస్తవాలు ఏమిటి? వాటిని తొలగించింది ఎవరు? అటవీ శాఖ తదుపరి చర్యలేమిటి? అన్న ప్రశ్నలకు అధికారుల సమాధానాల కోసం మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# "పెయిడ్ న్యూస్"పై ప్రత్యేక నిఘా


- జిల్లా స్థాయిలో ఎంసీఎంసీ ఏర్పాటు
- పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాజకీయ ప్రకటనలకు ముందస్తు ధ్రువీకరణ తప్పనిసరిగా పొందాలని పల్నాడు జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి కృతిక శుక్ల స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో 'పెయిడ్ న్యూస్'ను గుర్తించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఉత్తర్వులు నం. 170/రాజుజ-ఖీ1/2026, తేదీ 26.03.2026 ప్రకారం రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు, మీడియా సంస్థలు ఎన్నికల మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

ప్రకటనల ధ్రువీకరణకు ప్రత్యేక కమిటీలు

రాజకీయ ప్రకటనల ముందస్తు ధ్రువీకరణ కోసం పట్టణ స్థానిక సంస్థల స్థాయిలో కమిటీని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీకి కలెక్టర్ చైర్మన్‌గా, నరసరావుపేట మున్సిపల్ కమిషనర్, జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి సభ్యులుగా వ్యవహరిస్తారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి జాయింట్ కలెక్టర్ చైర్మన్‌గా, జెడ్పీ సీఈవో, సమాచార, పౌర సంబంధాల అధికారి సభ్యులుగా కమిటీ పనిచేస్తుందని పేర్కొన్నారు.

జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)ని ఏర్పాటు చేసి, కలెక్టరేట్‌లో కార్యాలయాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రకటనల ధ్రువీకరణకు అవసరమైన దరఖాస్తులను నిర్దేశిత పత్రాలతో కమిటీ




కార్యాలయంలో సమర్పించాలి.

### ఎలక్ట్రానిక్, డిజిటల్ ప్రకటనలకు ముందస్తు అనుమతి

టీవీ ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌లు, రేడియో, సినిమా థియేటర్లు, ఈ-పేపర్లు, ఆడియో-విజువల్ ప్రదర్శనలు, బల్క్ ఎస్ఎంఎస్‌లు, వాయిస్ సందేశాలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేసే రాజకీయ ప్రకటనలకు వర్తించే నిబంధనల ప్రకారం ముందస్తు ధ్రువీకరణ పొందాలి. ధ్రువీకరణ తప్పనిసరైన ప్రకటనలను అనుమతి పొందిన తర్వాతే ప్రసారం లేదా ప్రచురణ చేయాలని కలెక్టర్ సూచించారు.

### మూడు రోజుల ముందే దరఖాస్తు చేయాలి

రాజకీయ ప్రకటనల ధ్రువీకరణ కోసం నిర్దేశిత నమూనా (అనుబంధం-ఏ)లో దరఖాస్తు సమర్పించాలి. ప్రకటనకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రూపంలోని రెండు ప్రతులు, ధ్రువీకరించిన ట్రాన్స్‌క్రిప్ట్‌లు, వ్యయ వివరాలను జతచేయాలి. ప్రకటన ప్రసారం లేదా ప్రదర్శనకు ప్రతిపాదించిన తేదీకి కనీసం మూడు రోజుల ముందుగానే దరఖాస్తును కమిటీకి అందజేయాలి.పోలింగ్ ముగియడానికి ముందు ఉండే 48 గంటల నిశ్శబ్ద కాలంలో ఎన్నికల ప్రచారానికి సంబంధించిన రాజకీయ ప్రకటనలు ప్రచారం చేయరాదని కలెక్టర్ తెలిపారు.

### 'పెయిడ్ న్యూస్'పై నిరంతర పర్యవేక్షణ

జిల్లాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో ప్రచురితమయ్యే వార్తలు, విశ్లేషణలను ఎంసీఎంసీ పర్యవేక్షిస్తుంది. నగదు లేదా ఇతర ప్రయోజనాలకు ప్రతిఫలంగా అభ్యర్థికి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వార్తలు, విశ్లేషణలు ప్రచురించినట్లు గుర్తిస్తే, సంబంధిత నిబంధనల ప్రకారం వాటిని పెయిడ్ న్యూస్‌గా పరిశీలిస్తారు.అభ్యర్థి ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన సందర్భాల్లో ప్రామాణిక ప్రకటనల రేట్ల ఆధారంగా ఖర్చును అంచనా వేసి, సంబంధిత అభ్యర్థికి నోటీసు జారీ చేస్తారు. వివరణ ఇచ్చేందుకు 48 గంటల గడువు కల్పించిన అనంతరం, నిబంధనల ప్రకారం నిర్ధారించిన మొత్తాన్ని అభ్యర్థి ఎన్నికల వ్యయ ఖాతాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటారు.ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిగేలా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రింటింగ్ ప్రెస్‌లు, కేబుల్ ఆపరేటర్లు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ కృతిక శుక్ల సూచించారు.

# స్థానిక ఎన్నికల వేళ కోవూరులో వైసీపీకి షాకుల మీద షాకులు

- టీడీపీలోకి 30 మందికిపైగా కీలక నేతలు
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతుల సమక్షంలో టీడీపీలో చేరికలు
- బుచ్చిరెడ్డిపాళెం రూరల్, పంచేడు గ్రామ పంచాయతీకి చెందిన నేతల చేరిక
- టీడీపీలోనే కొనసాగాలని నిర్ణయించుకున్న సీనియర్ నేత యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని నేతల వెల్లడి





కోవూరు నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరింది. బుచ్చిరెడ్డిపాళెం రూరల్, పంచేడు గ్రామ పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ నేతలు 30 మందికిపైగా సాయంత్రం నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీపీఆర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తుమ్మల ప్రసాద్, సూరా మురళి ఆధ్వర్యంలో వచ్చిన నేతలకు వేమిరెడ్డి దంపతులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

స్థానిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా కొందరు నేతల ఇళ్లకు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి వెళ్లడంపై బుచ్చిరెడ్డిపాళెం రూరల్, పంచేడు ప్రాంతాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు అసంతృప్తికి గురయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో తుమ్మల ప్రసాద్, సూరా మురళి ఆధ్వర్యంలో 30 మందికిపైగా నేతలు తెలుగుదేశం పార్టీలో చేరారు.

వేమిరెడ్డి దంపతుల నాయకత్వంలో కోవూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలను చూసి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా నేతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వేమిరెడ్డి దంపతుల మార్గదర్శకత్వంలో పనిచేస్తామని, బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల విజయానికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

### టీడీపీలోనే కొనసాగాలని సీనియర్ నేత నిర్ణయం

మరోవైపు, ఇటీవల తెలుగుదేశం పార్టీని వీడాలనే ఆలోచన చేసిన బుచ్చిరెడ్డిపాళెం సీనియర్ నేత యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి తన నిర్ణయాన్ని మార్చుకుని పార్టీలోనే కొనసాగాలని నిర్ణయించుకున్నారు. ఉదయం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నివాసంలో పార్టీ పెద్దలతో జరిగిన చర్చల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానని ప్రకటించారు. అనంతరం బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి దొడ్ల విజయలక్ష్మి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. నాయకులు, కార్యకర్తలందరితో సమన్వయం చేసుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలిపారు.

ఒకవైపు పార్టీని వీడాలనే ఆలోచన చేసిన సీనియర్ నేత తిరిగి టీడీపీలోనే కొనసాగాలని నిర్ణయించుకోవడం, మరోవైపు వైఎస్సార్‌సీపీకి చెందిన 30 మందికిపైగా కీలక నేతలు తెలుగుదేశం పార్టీలో చేరడం కోవూరు నియోజకవర్గ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఈ పరిణామాలు తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో జోష్‌ని మరింత పెంచాయి.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కి ఆహ్వానం



చాత్తాద శ్రీవైష్ణవ అయ్యవార్లచే ఈనెల 25వ తేదీన దుర్గి లోని వేణు గోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో సాయంత్రం 5గం.లకి నిర్వహించు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవమునకు మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని ఆహ్వానించటం జరిగింది. ఎమ్మెల్యే తోపాటు యెనుముల కేశవరెడ్డి ని, యూత్ లీడర్స్ అక్కిరెడ్డి ని, చిరంజీవి రెడ్డి లను కూడా రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ మేరకు ఆహ్వాన పత్రిక అందించటం జరిగింది. దీనికి వారు సుముఖత వ్యక్తం చేసి, ఈ దైవ కార్యక్రమానికి వస్తున్నట్లుగా తెలిపారు.

## 29వ వార్డు టీడీపీ అభ్యర్థి గా నామినేషన్ వేసిన దొడ్డా అచ్చమ్మ



పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన దొడ్డా అచ్చమ్మ మాచర్ల మున్సిపాలిటీ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా 29వ వార్డు టీడీపీ అభ్యర్థి గా నామినేషన్ వేశారు.

## 21వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జక్కం వీరకుమారి నామినేషన్



### నరసాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు

నరసాపురం మున్సిపాలిటీలో స్థానిక ఎన్నికల సందడి నెలకొంది. 21వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జక్కం వీరకుమారి నామినేషన్ దాఖలు చేశారు. నరసాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో ఎన్నికల ఇన్‌చార్జ్ జూన్ బాబు సమక్షంలో నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన కార్యక్రమం జరిగింది.

### ఎన్నికల బరిలోకి జక్కం వీరకుమారి

21వ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా జక్కం వీరకుమారి నామినేషన్ సమర్పించడంతో వార్డులో ఎన్నికలపై ఆసక్తి నెలకొంది. స్థానికంగా ప్రజల సమస్యలను పరిష్కరించడం, వార్డు అభివృద్ధికి కృషి చేయడం వంటి అంశాలు మున్సిపల్ ఎన్నికల్లో కీలకంగా మారనున్నాయి.

మున్సిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ నరసాపురం మున్సిపాలిటీ కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ క్రమంలో అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పిస్తున్నారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ, పరిశీలన తదితర ప్రక్రియలు నిర్వహించనున్నారు. 21వ వార్డుపై రాజకీయ వర్గాల దృష్టి జక్కం వీరకుమారి నామినేషన్ దాఖలు చేశారు. ఆమెతో జక్కం తాతయ్య, జక్కం దుర్గా నాగేశ్వరరావు, పావురాల దేసయ్య, కొల్లాటి శ్రీను, బెల్లంకొండ చింటూ,

# అల్లరి నరేష్ హీరోగా నటిస్తోన్న భక్తిరస చిత్రం 'కనకదుర్గ' నుంచి తొలి పాట విడుదల.. 'అమ్మ కనకదుర్గ' అంటూ సాగే భక్తి గీతాన్ని విజయవాడలో ఆవిష్కరించిన తమన్ అండ్ టీమ్

నవరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బిర్లా స్టూడియోస్, టెంపుల్ టౌన్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న భక్తిరస చిత్రం 'కనకదుర్గ' నుంచి తొలి పాట 'అమ్మ కనకదుర్గ'ను విజయవాడలో విడుదల చేశారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ స్వరపరిచిన ఈ పాటను జీ మ్యూజిక్ కంపెనీ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. తమన్ ఎస్ సంగీతం అందించిన ఈ పాటకు సిరాశ్రీ సాహిత్యం అందించారు. కనకదుర్గమ్మ దివ్య అనుగ్రహం, శక్తి, ఆధ్యాత్మిక విశిష్టతను చాటిచెప్పేలా ఈ పాటను రూపొందించారు. భక్తి ప్రధానంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలోని అంతర్లీన భావాన్ని ఈ పాట ఆవిష్కరిస్తోంది.



విజయవాడలో ఈ పాటను విడుదల చేయడం వెనుక ప్రత్యేకమైన కారణం ఉంది. శ్రీ కనకదుర్గమ్మవారి ప్రసిద్ధ ఆలయం ఉన్న ఈ నగరానికి అమ్మవారితో విడదీయలేని ఆధ్యాత్మిక అనుబంధం ఉంది. ముఖ్యంగా నవరాత్రులు, భవానీ దీక్షల సమయంలో లక్షలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. అలాంటి పవిత్ర నగరంలో ఈ పాటను విడుదల చేయడం ద్వారా, అమ్మవారిపై ప్రజలకు ఉన్న భక్తి విశ్వాసాలను ఈ పాటతో ముడిపెట్టారు. సినిమా సంగీత ప్రయాణానికి శ్రీకారం చుడుతున్న ఈ పాట, అమ్మవారి పట్ల భక్తులకున్న ఆరాధనా భావానికి ప్రతిబింబంగా నిలుస్తోంది.

మ్యూజిక్ డైరెక్టర్ తమన్‌కు ఈ పాట ఎంతో ప్రత్యేకమైనది. కనకదుర్గమ్మవారికి పరమ భక్తుడైన తమన్, అమ్మవారి దర్శనం కోసం తరచూ విజయవాడకు వెళ్తుంటారు. ఆ భక్తి భావమే ఈ పాటలోనూ ప్రతిబింబించింది. మధురమైన స్వరాలు, అర్థవంతమైన సాహిత్యంతో రూపొందిన 'అమ్మ కనకదుర్గ' గీతం.. భక్తుడు అమ్మవారిని ప్రార్థించే భావోద్వేగాన్ని ఆవిష్కరిస్తోంది. సినిమా పరిధిని దాటి, అమ్మవారిపై భక్తులకు ఉన్న ఆరాధనా భావాన్ని సంగీత రూపంలో ఈ పాట చాటిచెబుతోంది.

ఈ చిత్రంలో అల్లరి నరేశ్, కాజల్ చౌదరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తుండగా, బీవీఎస్ రవి కథను అందించారు. అమ్మవారి ఆధ్యాత్మిక విశిష్టత నేపథ్యంలో భక్తి, యాక్షన్, భావోద్వేగాల కలయికగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తాజాగా విడుదలైన తొలి పాట.. అమ్మవారిపై భక్తి విశ్వాసాలను ప్రతిబింబిస్తూ సినిమా ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేస్తోంది.

భవానీ దీక్ష సంప్రదాయంతో ఈ సినిమాకు ఉన్న అనుబంధం.. అల్లరి నరేశ్ తన పాత్ర కోసం సిద్ధమైన తీరులోనూ కనిపించింది. షూటింగ్ సమయంలో ఆయన దీక్ష నియమాలను పాటిస్తూ క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అనుసరించారు. ఇందులో భాగంగా మాంసాహారాన్ని తీసుకోలేదు. చెప్పులను ధరించలేదు.

విజయవాడలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో చిత్ర బృందం సమక్షంలో ఈ పాటను విడుదల చేశారు. 'అమ్మ కనకదుర్గ' పాటతో సినిమా ప్రమోషన్లకు శ్రీకారం చుట్టిన చిత్ర బృందం.. భక్తి, సంగీతానికి ప్రాధాన్యమిస్తూ ప్రేక్షకులకు చేరువయ్యే ప్రయత్నం చేస్తోంది. ఈ సందర్భంగా..

హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ "అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. మా నాన్నఈవీవీ సత్యనారాయణ గారు విజయవాడ కనకదుర్గమ్మకు పరమ భక్తులు. నేను ఇప్పటివరకు ఎన్నో డిఫరెంట్ జోనర్స్ మూవీస్ చేశాను. అయితే తొలిసారి 'కనకదుర్గ' అనే భక్తిరస చిత్రంలో నటిస్తున్నాను. అందుకే ఈ వేడుకను నిర్వహించడానికి విజయవాడ సరైన వేదిక అని భావించాం. ఈ నవరాత్రుల్లో ఎక్కడ చూసినా మార్మోగిపోయేలా ఒక పాటను కంపోజ్ చేయాలని తమన్ గారిని కోరాను. ఆయన అద్భుతమైన పాటను అందించారు. ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా ముందుకు తీసుకెళ్లడంలో సహకరించిన బీవీఎస్ రవి గారికి, అజిత్ ఠాకూర్ గారికి, సునీల్ చైనాని గారికి నా కృతజ్ఞతలు. అలాగే మా దర్శకుడు ప్రదీప్ మద్దాలి గారికి, పాటల రచయిత సిరాశ్రీ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. సినిమా షూటింగ్ పూర్తయింది. సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది" అని అన్నారు.

బిర్లా స్టూడియోస్ సహ నిర్మాత సునీల్ చైనాని మాట్లాడుతూ.. "కనకదుర్గమ్మవారి భక్తి విశ్వాసాలతో ముడిపడిన విజయవాడలో, నవరాత్రుల పవిత్ర సమయంలో 'అమ్మ కనకదుర్గ' పాటను విడుదల చేయడం ఎంతో ప్రత్యేకం. తమన్ తనదైన శైలిలో ఈ పాటకు ప్రాణం పోశారు. సినిమాలో కీలకమైన భక్తి భావాన్ని, ఆధ్యాత్మికతను తన సంగీతంతో అద్భుతంగా ఆవిష్కరించారు. అమ్మవారి ఆలయంలోనే ఆమెను కీర్తిస్తూ రూపొందించిన ఈ పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. ఈ సందర్భంగా కనకదుర్గమ్మవారి ఆశీస్సులు కోరుకుంటున్నాం" అన్నారు.

టెంపుల్ టౌన్ పిక్చర్స్ నిర్మాతలు అజిత్ ఠాకూర్, బీవీఎస్ రవి మాట్లాడుతూ.. "అమ్మవారితో ఎంతో ఆధ్యాత్మిక అనుబంధం ఉన్న విజయవాడలో 'అమ్మ కనకదుర్గ' పాటను విడుదల చేయడం మాకు ఎంతో ప్రత్యేకమైన సందర్భం. తమన్ ఎస్ సంగీతం, సిరాశ్రీ సాహిత్యం ఈ పాటలో కనకదుర్గమ్మవారి భక్తి భావాన్ని, దివ్యశక్తిని అద్భుతంగా ఆవిష్కరించాయి. ఈ పాట భక్తుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకోవడంతో పాటు, వారి ప్రార్థనలు, పండుగ వేడుకల్లో భాగం కావాలని కోరుకుంటున్నాం. భక్తి విశ్వాసాల నేపథ్యంలో రూపొందిస్తున్న ఈ కథను ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లే మా ప్రయాణంలో ఈ పాట విడుదల ఒక అర్థవంతమైన తొలి అడుగు" అన్నారు.

జీ మ్యూజిక్ కంపెనీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సుజల్ పరేఖ్ మాట్లాడుతూ "సంగీతానికి భాష, సంస్కృతి, తరాలకు అతీతంగా ప్రజలను అనుసంధానించే శక్తి ఉందని జీ మ్యూజిక్ కంపెనీ విశ్వసిస్తుంది. 'అమ్మ కనకదుర్గ' పాట కనకదుర్గమ్మవారి ఆధ్యాత్మిక విశిష్టతను, భక్తి సంగీతానికి ఉన్న శక్తిని చాటిచెబుతుంది. ఈ పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు బిర్లా స్టూడియోస్, టెంపుల్ టౌన్ పిక్చర్స్‌తో కలిసి పనిచేయడం సంతోషంగా ఉంది. ఈ గీతం నవరాత్రి వేడుకల్లో, భక్తులు అమ్మవారిని స్మరించుకునే సందర్భాల్లో ఒక ప్రత్యేక భాగం కావాలని ఆశిస్తున్నాం" అని అన్నారు.

సంగీత దర్శకుడు తమన్ మాట్లాడుతూ.. "కనకదుర్గమ్మవారు నా హృదయంలో ఎప్పుడూ ఎంతో పవిత్రమైన స్థానంలో ఉంటారు. అందుకే 'కనకదుర్గ' చిత్రం నాకు చాలా ప్రత్యేకం. 'అమ్మ కనకదుర్గ' పాటకు సంగీతం అందించడం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది. ఈ పాట కేవలం ఓ సంగీత రచనలా కాకుండా.. భక్తుడు అమ్మవారిని ప్రార్థించే సమయంలో కలిగే గాఢమైన భావోద్వేగాన్ని, అమ్మవారి అపారమైన శక్తిని, కరుణను ప్రతిబింబించేలా ఉండాలని కోరుకున్నాను. అమ్మవారి దర్శనం కోసం తరచూ వచ్చే విజయవాడలో ఈ పాటను విడుదల చేయడం మరింత ప్రత్యేకంగా అనిపిస్తోంది. ఈ గీతం ప్రతి భక్తుడి హృదయాన్ని తాకి, వారి ప్రార్థనలు, పండుగ వేడుకల్లో భాగం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు.

'అమ్మ కనకదుర్గ' పాట ప్రస్తుతం జీ మ్యూజిక్ కంపెనీ యూట్యూబ్ ఛానెల్‌తో పాటు ప్రముఖ మ్యూజిక్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో అందుబాటులో ఉంది.

# "క్రేజీ కల్యాణం" సినిమా ప్రేక్షకుల రివార్డ్స్ అందుకుంటోంది, అవార్డ్స్ కూడా సాధిస్తుంది - సక్సెస్ మీట్ లో 'నవరసరాయ' డా. నరేష్ విజయ కృష్ణ

'నవరసరాయ' డా. నరేష్ విజయ కృష్ణ, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా "క్రేజీ కల్యాణం". ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మించారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందించారు. ఇటీవలే "క్రేజీ కల్యాణం" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చి అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణతో ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనటి నీల ప్రియ మాట్లాడుతూ – క్రేజీ కల్యాణం లాంటి మంచి చిత్రంలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. కేరళ అమ్మాయి అయినా అనుపమ తెలుగింటి అమ్మాయిలా డైలాగ్స్ చెప్పి ఆకట్టుకుంది. ప్రేక్షకుల ఆదరణ వల్లే మా సినిమా బాక్సాఫీస్ వద్ద నిలబడింది. అన్నారు.నటుడు గౌరిశంకర్ మాట్లాడుతూ – మా క్రేజీ కల్యాణం సినిమా థియేటర్ లో ప్రేక్షకులతో కలిసి చూశాను. థియేటర్ నిండిపోయింది. ప్రేక్షకులు తెరపై కామెడీ సీన్స్ వస్తే నవ్వుతున్నారు. ఎమోషనల్ సీన్స్ లో థియేటర్ సైలెన్స్ అవుతోంది. చాలా మంది అమ్మాయిలు తమ పేరెంట్స్ తో కలిసి మా సినిమా చూసేందుకు రావడం సంతోషంగా ఉంది. అన్నారు.నటుడు లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ – డైరెక్టర్ బద్రప్ప నాకు తమ్ముడు లాంటి వాడు. కానీ ఈ సినిమాలో అవకాశం ఇవ్వడం ద్వారా నాకు దేవుడు అయ్యాడు. మా ప్రాంతాలైన మెదక్, సిద్ధిపేట, గజ్వేల్ లో ఎక్కడ థియేటర్ కు వెళ్లి మా సినిమా చూసినా ప్రేక్షకులు హౌస్ ఫుల్స్ అవుతున్నారు. నన్ను నటుడిగా గుర్తుపడుతున్నారు. అన్నారురైటర్ శ్రీనివాస రవీంద్ర మాట్లాడుతూ – ఇది ప్రతి తండ్రి, కూతురు చూడాల్సిన సినిమా. ప్రేమ, బాధ్యత కారణంగా తండ్రి తన కూతురుకు కొన్ని నిర్బంధాలు పెడతాడు. ఆ నిర్బంధాలు దాటుకుని వచ్చిన ఒక కూతురు కథే ఈ సినిమా. ఒక రకంగా అభ్యుదయ మూవీ అనుకోవచ్చు. మా సినిమాలో అనుపమ తన పర్ ఫార్మెన్స్ తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటోంది. అన్నారు.డీవోపీ శ్యామ్ దూపాటి మాట్లాడుతూ – మేము థియేటర్స్ లో ఆడియెన్స్ తో కలిసి మా సినిమా చూశాం. వాళ్లు ఇది తప్పకుండా చూడాల్సిన సినిమా అని చెబుతున్నారు. పాజిటివ్ టాక్ ఉండటం వల్లే రోజు రోజుకూ బాక్సాఫీస్ వద్ద మా మూవీ స్ట్రాంగ్ అవుతోంది. అన్నారు.

ఆర్ట్ డైరెక్టర్ సాయి కదిర మాట్లాడుతూ – మా సినిమాను ప్రేక్షకులు బాగా రిసీవ్ చేసుకుంటున్నారు. సోషల్ మీడియాలోనూ ప్రతి చోటా పాజిటివ్ గా చెబుతూ పోస్ట్ లు చేస్తున్నారు. మా మూవీకి సపోర్ట్ గా నిలిచిన వారికి థ్యాంక్స్. అన్నారు.లిరిసిస్ట్ డా.గోరటి వెంకన్న మాట్లాడుతూ – ఈ చిత్రంలో మూడు పాటలు రాశాను. పాటలు రాయడానికి కావాల్సినంత స్వేచ్ఛను దర్శకుడు ఇచ్చారు. తొలి సినిమా అంటే నిర్మాతలు అన్ని కమర్షియల్ హంగులు ఉండాలనుకుంటారు. కానీ ఎలాంటి అశ్లీలత, హింస, అసభ్యత లేకుండా చక్కటి ఫ్యామిలీ మూవీ నిర్మించడం నిర్మాతగా జగన్ మోహన్ రెడ్డి ప్యాషన్ ను చూపిస్తోంది. ఈ అవకాశాన్ని అంతే జాగ్రత్తగా ఉపయోగించారు దర్శకుడు బద్రప్ప. నరేష్, అనుపమ, తరుణ్ భాస్కర్, అఖిల్..ఇలా వీళ్లందరి నటన ఆకట్టుకుంది. ఒక పర్పస్ ఫుల్ మూవీగా మీ ముందుకు వచ్చిన క్రేజీ కల్యాణం సినిమాను ప్రేక్షకులే మరింత ముందుకు తీసుకెళ్లాలి. అన్నారు. డైరెక్టర్ బద్రప్ప గాజుల మాట్లాడుతూ – మా క్రేజీ కల్యాణం సినిమాను ప్రతి ఆడ పిల్ల ఓన్ చేసుకుంటోంది. అమ్మాయిలు తమ కుటుంబంతో కలిసి మా సినిమాను చూస్తున్నారు. ఈ రోజు బతుకమ్మ పండుగ, ఇక రేపటి నుంచి మీ క్రేజీ కల్యాణం థియేటర్స్ లోనే సందడి చేస్తామంటూ అమ్మాయిలు చెబుతున్నారు. నేను నా జీవితంలో చూసిన మనుషులను స్ఫూర్తిగా తీసుకుని ఈ చిత్రాన్ని రూపొందించాను. మా సినిమా ఇంత గ్రాండ్ గా మీ ముందుకు వచ్చి సక్సెస్ అందుకుందంటే అందుకు మా ప్రొడ్యూసర్ జగన్ మోహన్ గారే కారణం. ఆయన ధైర్యం వల్లే ఇదంతా సాధ్యమైంది. ఫ్యామిలీ ఆడియెన్స్ మా సినిమాను బాగా ఆదరిస్తున్నారు. వాళ్లు సినిమాను ఎంజాయ్ చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా వాళ్ల రెస్పాన్స్ తెలియజేస్తున్నారు. నిజాయితీగా ఒక మంచి కథ రాసి తీస్తే తప్పకుండా విజయం లభిస్తుందని మా క్రేజీ కల్యాణం సినిమాతో మరోసారి ప్రూవ్ అయ్యింది. అన్నారు.

ప్రొడ్యూసర్ బూసం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ – ప్రీ రిలీజ్ తర్వాత మా టీమ్ అందరికీ షో వేశాం. సినిమా బాగుందని చెప్పారు. అలాగే బయట నుంచి ఎలాంటి రెస్పాన్స్ ఉంటుందో అని టెన్షన్ పడ్డాం. మా సినిమాకు సపోర్ట్ చేసి విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ముందుగా మీడియా మిత్రుల్లో చాలా మంది నాకు మెసేజ్ లు, ఫోన్స్ చేసి మంచి సినిమా చేశారని అప్రిషియేట్ చేస్తున్నారు. మేము చాలా జిల్లాలు తిరిగి థియేటర్స్ కు వెళ్తున్నాము. అనుపమ కూడా మాతో పాటు థియేటర్ విజిట్స్ కు వస్తోంది. నరేష్ గారు తన వెహికిల్స్ లోనే ఒక ప్రొడ్యూసర్ లా మమ్మల్ని తీసుకెళు న్నారు. ఎక్కడ చూసినా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. పెద్ద సినిమాల మధ్య మీ సినిమా వేశారు కదా అంటున్నారు. కానీ పండక్కి అన్ని సినిమాలను ఆదరిస్తారని నమ్మాం. ఈ రోజు నుంచి మా సినిమా థియేటర్స్ లో మరింత పికప్ కాబోతోంది. మంచి చిత్రాన్ని ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. మరోసారి మా టీమ్ అందరికీ థ్యాంక్స్ చెబుతున్నా. అన్నారు.

హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ – మేము థియేటర్స్ విజిట్స్ కు వెళ్లినప్పుడు ఆడియెన్స్ రెస్పాన్స్ చూసి చాలా హ్యాపీగా ఫీలవుతున్నాం. ఇలాంటి మంచి సినిమా రావాలంటే బద్రప్ప లాంటి దర్శకుడు, జగన్ గారి లాంటి ప్రొడ్యూసర్, డా.గోరటి వెంకన్న లాంటి లిరిసిస్ట్, సురేష్ బొబ్బిలి లాంటి మ్యూజిక్ డైరెక్టర్..ఇలా టీమ్ అంతా ఉండాలి. ఇలాంటి సబ్జెక్ట్ ను నమ్మి సినిమా చేయాలంటే గట్స్, ప్యాషన్ ఉన్న ఇలాంటి టీమ్ కావాలి. పరదా సినిమా చేసినప్పుడు ఆ మూవీ కంటెంట్ మీద నమ్మకం ఉంది అని చెప్పాను. ఈ రోజు హాట్ స్టార్ లో ఆ సినిమా నెం.1 ప్లేస్ లో ట్రెండ్ అవుతోంది. మంచి సినిమా చేస్తే ప్రేక్షకులు తప్పకుండా ప్రశంసిస్తారు అనేందుకు ఆ సినిమా ఎగ్జాంపుల్. నేను నా కెరీర్ లో కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను, కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న చిత్రాలను ప్రయత్నిస్తున్నాను. దాంతో ప్రేక్షకులకు వినోదంతో పాటు ఒక చిన్న మెసేజ్ కూడా ఇవ్వగలుగుతున్నా. కొత్తగా మీకు ఏదో చెప్పాలని అనుకుంటాను. నా కాస్ట్ అండ్ క్రూ అందరికీ థ్యాంక్స్. ముఖ్యంగా నరేష్ గారి లాంటి ఆర్టిస్ట్ తో కలిసి పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఇలాంటి మంచి స్టోరీస్ ను సపోర్ట్ చేయడాన్ని ఇష్టపడతాను. ఫ్యామిలీస్ మా సినిమాను యాక్సెప్ట్ చేస్తున్నారు. అందుకే షోస్ పెరుగుతున్నాయి. హౌస్ ఫుల్స్ అవుతున్నాయి. అన్నారు.

'నవరసరాయ' డా. నరేష్ విజయ కృష్ణ మాట్లాడుతూ – మా సినిమాను మీడియా మిత్రులు చాలా సపోర్ట్ చేస్తున్నారు. రివ్యూస్ లో మంచి రేటింగ్స్ ఇచ్చారు. డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు మా సినిమాను ప్రశంసించి మా టీమ్ అందరినీ అభినందించారు. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నాం. మేము థియేటర్స్ విజిట్స్ కు వెళ్తూ మీడియా మిత్రుల స్పందన చూస్తున్నాం. దసరా పండక్కి రక్తపాతాల కథల సినిమాలతో పాటు రక్త సంబంధాల కథల సినిమాలు కూడా చూస్తామని తెలుగు ఆడియెన్స్ ప్రూవ్ చేశారు. మా డిస్ట్రిబ్యూటర్స్ నమ్మకం, ధైర్యం కూడా నిజమైంది. ఎమోషన్స్ లో ప్రతి తెలుగు వాడిని కలిపే సినిమా ఇది. అదే ఈ సినిమా సక్సెస్ కు కారణం. ఈ సినిమా రివార్డ్స్ తో పాటు అవార్డ్స్ కూడా సాధిస్తుంది. కథను నమ్మి మా ప్రొడ్యూసర్ బాగా ఖర్చు పెట్టి ఈ సినిమా నిర్మించారు. ఆయన ఈ రోజు దాదాపు బ్రేక్ ఈవెన్ లో ఉన్నారు. జగన్ మోహన్ లాంటి ప్రొడ్యూసర్స్ బాగుంటే ఇలాంటి మంచి చిత్రాలు మరిన్ని చేస్తారు. ఆయన ప్రాఫిట్స్ లోకి వెళ్తారు. ఇంత పెద్ద విజయాన్ని మా సినిమాకు ఇచ్చినందుకు ప్రేక్షకులకు, మీడియా మిత్రులకు థ్యాంక్స్. అన్నారు.

నటీనటులు – 'నవరసరాయ' డా. నరేష్ విజయ కృష్ణ, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్ ఉడ్డెమారి, తదితరులు

టెక్నికల్ టీమ్

కాస్ట్యూమ్ డిజైనర్ – జె.గాయత్రి దేవి

ఆర్ట్ డైరెక్టర్ – సాయి కదిర

ప్రొడక్షన్ డిజైనర్ – శ్రీపాల్ మాచర్ల

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – అఖిల్ సాయి శ్రీమూర్తి

# #CULT కంటెంట్ గ్లోబల్‌గా కనెక్ట్ అవుతుంది. యాక్షన్‌తో పాటు ఇంటెన్స్ డ్రామా ఉంటుంది. ఆడియన్స్‌ను ఒక కొత్త వరల్డ్‌కి తీసుకెళ్తుంది: ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మాస్ కా దాస్ విశ్వక్‌సేన్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్, తారక్ సినిమాస్, గ్లోబల్ స్లాషర్ ఫిల్మ్ 'బజఖూ' డెడ్లీ సర్వైవల్ గేమ్ ట్రైలర్ లాంచ్



మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ 'బజఖూ' చిత్రంతో డార్క్ వరల్డ్ లోకి అడుగుపెడుతున్నారు. హీరోగా నటించడంతో పాటు ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే అందించి, దర్శకత్వ బాధ్యతలు కూడా చేపట్టారు. తారక్ సినిమాస్ బ్యానర్‌పై సందీప్ కాకరాల నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని, వాస్తవ జీవితంలో చోటుచేసుకున్న భయానక ఘటనల స్ఫూర్తితో రూపొందించిన భారతదేశపు తొలి స్లాషర్ థ్రిల్లర్. సినిమా థియేట్రికల్ రిలీజ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రమాదం, హింస, ఊహించని మలుపులతో నిండిన భయానక ప్రపంచాన్ని ఈ ట్రైలర్ పరిచయం చేస్తోంది.

గోవాలోని ఒక నిర్మానుష్య ఐలాండ్ ఎస్టేట్‌లో 300 మందికి పైగా చిక్కుకుపోవడంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఆ ప్రాంగణం చుట్టూ ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ ఉండటంతో పాటు, ఎంట్రీ గేట్ వద్ద ఆర్‌డీఎక్స్ పేలుడు పదార్థాలను అమర్చడంతో అక్కడి నుంచి తప్పించుకోవడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తుంది. ప్రాణాలతో బయటపడాలంటే ప్రాణాంతకమైన గేమ్స్‌లో పాల్గొనడం తప్ప మరో మార్గం ఉండదు. ప్రతి నిర్ణయం ప్రాణాల మీదకు తెచ్చే ప్రమాదం ఉన్న ఈ గేమ్స్‌లో ఎవరు నిలబడతారు? ఎవరు ప్రాణాలు కోల్పోతారు? అనే ఉత్కంఠ నెలకొంటుంది. ఈ భయానక పరిస్థితుల్లో చిక్కుకున్న వారిలో డీఎస్పీ సంకల్ప్ నాయక్ కూడా ఒకరు. పరిస్థితులు మరింత ప్రమాదకరంగా మారుతున్న కొద్దీ ఆయన తనదైన రీతిలో ఈ సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది.

టీజర్‌లో విశ్వక్‌సేన్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపిస్తారని సూచించగా, ట్రైలర్ ఆయన పాత్రలో మరో కోణాన్ని ఆవిష్కరించింది. డ్రగ్స్ అంటే తీవ్రంగా వ్యతిరేకించే, నేరస్థులను తనదైన కఠినమైన పద్ధతిలో ఎదుర్కొనే బాడాస్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించారు. దూకుడు, యాటిట్యూడ్, హ్యూమర్ కలగలిసిన ఈ పాత్ర సినిమా డార్క్ బ్యాక్‌డ్రాప్ కి ఆకర్షణను తీసుకొస్తుంది. విశ్వక్‌సేన్ తనదైన స్టైల్, తీవ్రతతో పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు.

గాయత్రి భరద్వాజ్, తారక్ పొన్నప్ప, మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్ తదితరులు పోషించిన కీలక పాత్రలను కూడా ట్రైలర్‌లో పరిచయం చేశారు. ఈ పాత్రలన్నీ కలిసి ఉత్కంఠభరితమైన కథను ముందుకు నడిపిస్తున్నాయి.

రచయితగా, దర్శకుడిగా విశ్వక్‌సేన్ ఈ విభిన్నమైన కథాంశాన్ని తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. థ్రిల్లింగ్ మూమెంట్స్, హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు, హాస్యాన్ని మేళవిస్తూ కథనాన్ని రూపొందించారు. దీంతో 'బజఖూ' ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచింది. తరుణ్ భాస్కర్ రాసిన డైలాగ్స్ సన్నివేశాలకు మరింత పదును తీసుకొచ్చాయి. అరవింద్ ములే రూపొందించిన ప్రొడక్షన్ డిజైన్ స్లాషర్ జానర్‌కు తగిన డేంజర్ వాతావరణాన్ని సృష్టించింది. సినిమాటోగ్రాఫర్ అరవింద్ విశ్వనాథన్ తన ప్రత్యేకమైన విజువల్స్, ఉత్కంఠను పెంచే కెమెరా వర్క్‌తో ప్రేక్షకులను కథలోకి తీసుకెళ్లారు. రవి బస్రూర్ అందించిన ఇంటెన్స్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సస్పెన్స్‌ను మరింత పెంచుతూ సన్నివేశాలకు బలాన్ని చేకూర్చింది. రవి తేజ గిరిజాల ఎడిటింగ్ . సాంకేతిక బృందం సినిమా మొత్తం ప్రభావవంతంగా రూపొందడంలో కీలక పాత్ర పోషించింది.విభిన్నమైన కథాంశం, డేంజర్ నేపథ్యం, ఆసక్తికరమైన హీరో పాత్ర, స్టైలిష్ ప్రెజెంటేషన్‌తో 'బజఖూ' ట్రైలర్ ప్రేక్షకులపై బలమైన ముద్ర వేసి, సినిమాపై అంచనాలను పెంచింది. ఈ చిత్రం అక్టోబర్ 30న తెలుగు, హిందీ, ఇంగ్లీష్, జపనీస్, స్పానిష్ భాషల్లో ఒకేసారి థియేటర్లలో విడుదల కానుంది.హీరో విశ్వక్‌సేన్ మాట్లాడుతూ..అందరికీ నమస్తే. మనం ఎప్పుడూ భయం, స్ట్రెస్, యాంగ్జైటీ తీసుకోకూడదు. ఇవ్వాలి.. ఇచ్చి పడేయాలి. ఈ సినిమా లాంచ్ చేసినప్పుడు మా యాక్టింగ్ గురువు తాజుద్దీన్ గారిని పిలిచి డైరెక్ట్ చేయమని చెప్పాను. కాకపోతే ఈ మధ్యకాలంలో నా నుంచి వచ్చిన కొన్ని సినిమాలు అనుకున్నంతగా రాణించలేదు. ఒకరుని ఒడ్డుకి లాగాలంటే నేను ఒడ్డున ఉండాలి. అందుకే ఈ సినిమాని నేనే డైరెక్ట్ చేస్తానని చెప్పాను. ఈ సందర్భంగా ఆయనకు సారీ చెప్తున్నాను. నేను నా డైరెక్టర్‌ని నమ్ముతాను. ఫలితం ఎలా ఉన్నప్పటికీ అందరం కలిసే సినిమా చేస్తాం. ఒక సినిమా వర్కవుట్ కాకపోవడానికి కేవలం డైరెక్టర్ కారణం కాదు. చాలా కారణాలు ఉంటాయి. 'ఫలక్‌నుమా దాస్' సినిమాకి నా కోసం నేను నిలబడ్డాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో 'కల్ట్' సినిమాని కూడా నేనే డైరెక్ట్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఇది చాలా గ్రాండ్ ఫిల్మ్. ఇందులో ఎలాంటి ఈక్వేషన్స్, క్యాలిక్యులేషన్స్ ఉండవు. చాలా హానెస్ట్‌గా ఈ సినిమా చేశాం. అందరం కష్టపడి పనిచేశాం. ఇందులో 150 మంది ప్రొఫెషనల్ యాక్టర్స్ ఉన్నారు. అందరూ జీవితంలో గొప్ప స్థాయికి వెళ్లాలి, ఎదగాలని పెద్ద పెద్ద డ్రీమ్స్‌తో వచ్చిన యాక్టర్స్. నా కోసం ఈ సినిమాలో భాగమయ్యారు. ఈ సినిమా మొదటి ఐదు నిమిషాలకే మీ అందరినీ ఒక కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. మీకు ట్రైలర్ నచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. ఇది గ్లోబల్ కంటెంట్. అందుకే సినిమాని జపనీస్, స్పానిష్ భాషల్లో డబ్ చేశాం. ఇది భాషను దాటి వెళ్లే సినిమా. రెండు గంటల 20 నిమిషాల పాటు ఇంటెన్స్ డ్రామా ఉంటుంది. యాక్షన్ కంటే ఆడియన్స్ డ్రామాకి కనెక్ట్ అవుతారు. నేను ఎక్స్‌పెరిమెంట్ చేసిన ప్రతిసారీ ఆడియన్స్ కనెక్ట్ అయ్యారు. అదే నమ్మకంతో ఈ సినిమా చేస్తున్నాను.యాక్టర్ ఈజీ మాట్లాడుతూ..కార్తికేయ, అనిరుధ్ అందరితో కలిసి పనిచేయడం చాలా ఆనందాన్నిచ్చింది. రవి బస్రూర్ గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. విశ్వక్ అన్నకి థాంక్యూ. అక్టోబర్ 30న తప్పకుండా ఈ సినిమాని మీరందరూ థియేటర్లలో చూడాలని కోరుకుంటున్నాను.అనిరుధ్ మాట్లాడుతూ..ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా హ్యాపీగా ఉంది. నాకు అవకాశం ఇచ్చిన విశ్వక్‌కి థాంక్యూ. ఈ టీమ్‌తో కలిసి పనిచేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది.కార్తికేయ మాట్లాడుతూ..ఇది థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా. జీవితంలో ఎలాంటి స్ట్రెస్ తీసుకోకూడదు. ఏదైతే అది అయిందని ముందుకు వెళ్లాలి. విశ్వక్ అన్న ట్రైలర్‌లో చెప్పినట్టు ఏదైతే అది అయిందని ముందుకు వెళ్లాలి. నాకు ఈ సినిమాలో మంచి అవకాశం ఇచ్చిన విశ్వక్‌కి థాంక్యూ. విశ్వక్ అన్నకి సినిమా అంటే మ్యాడ్ పాషన్. ట్రైలర్‌కు మించిన ఎక్స్‌పీరియన్స్ థియేటర్‌లో ఉంటుంది.తారక్ పొన్నప్ప మాట్లాడుతూ..ట్రైలర్ అద్భుతంగా ఉంది. ఇది నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుంది. 'పుష్ప'లో చేసిన క్యారెక్టర్ తర్వాత మరో స్థాయిలో చేసిన క్యారెక్టర్ ఇది. ఇంత మంచి క్యారెక్టర్ ఇచ్చిన విశ్వక్‌కి థాంక్యూ. కచ్చితంగా మీరందరూ చాలా ఎంజాయ్ చేస్తారు.సందీప్ కాకరాల మాట్లాడుతూ.. ఇది విశ్వక్ విశ్వరూపం. అక్టోబర్ 30న థియేటర్లలో కలుద్దాం.నటీనటులు: విశ్వక్‌సేన్, గాయత్రి భరద్వాజ్, తారక్ పొన్నప్ప, మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, కార్తికేయ, అనిరుధ్ భాస్కర్, ఈజీ, యజ్ఞ తుర్లపాటి, కబీర్ భారతీయ, విశాక్ నాయర్, చేబూరి వివేక్.

సాంకేతిక బృందం:కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: విశ్వక్‌సేన్నిర్మాత: సందీప్ కాకరాలబ్యానర్: తారక్ సినిమాస్సంగీతం: రవి బస్రూర్సంభాషణలు: తరుణ్ భాస్కర్సినిమాటోగ్రఫీ: అరవింద్ విశ్వనాథన్ప్రొడక్షన్ డిజైనర్: అరవింద్ ములేఎడిటర్: రవి తేజ గిరిజాలకాస్ట్యూమ్ డిజైనర్: జి. అన్నపూర్ణఫైట్స్: కరుణాకర్, జాషువాపీఆర్వో: వంశీ-శేఖర్మార్కెటింగ్: హ్యాష్‌ట్యాగ్ మీడియా

# వైద్య సేవల విస్తరణకు ఏఐ కీలకం

**వారణాసిలో ఎస్‌టీపీఐ టెక్ సదస్సు.. ఆరోగ్యం, సహాయక సాంకేతికతలపై చర్చ**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**

వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో కృత్రిమ మేధ (ఏఐ) కీలక పాత్ర పోషించగలదని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్ అన్నారు. వారణాసిలోని ఐఐటీ బీహెచ్‌యూలో 'ఆరోగ్యం--సహాయక సాంకేతికతల కోసం ఏఐ' అంశంపై నిర్వహించిన టెక్ సదస్సులో ఆయన ముఖ్య ప్రసంగం చేశారు. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీపీఐ), ఐఐటీ బీహెచ్‌యూలోని సెంటర్ ఫర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సీఐఐఈ) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.వైద్య సదుపాయాలు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో సేవలను విస్తరించేందుకు, వైద్యుల నిర్ణయాలకు తోడ్పడేందుకు ఏఐ ఉపయోగపడుతుందని కృష్ణన్ పేర్కొన్నారు. వ్యాధుల ప్రాథమిక పరీక్షలు, నిర్ధారణ, దూరప్రాంతాల నుంచి ఐసీయూ పర్యవేక్షణ, శస్త్రచికిత్సల ప్రణాళిక వంటి రంగాల్లో దీని వినియోగ అవకాశాలను వివరించారు. వివిధ విద్యా విభాగాల్లో ఏఐ బోధనను ప్రవేశపెట్టడంతోపాటు సాంకేతికత, వైద్యశాస్త్రం, పరిశోధనలను సమన్వయం చేయాలని సూచించారు. ఇండియాఏఐ మిషన్, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల మద్దతును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఎస్‌టీపీఐ డైరెక్టర్ జనరల్ అరవింద్ కుమార్ మాట్లాడుతూ.. దేశీయ ఆవిష్కరణలు, వ్యవస్థాపకత ద్వారా ఏఐ రంగంలోనూ భారత్ సత్తా చాటగలదన్నారు. యువత ఉద్యోగార్థులుగానే కాకుండా ఉద్యోగాలు కల్పించే వ్యవస్థాపకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎస్‌టీపీఐకి చెందిన 27 వ్యవస్థాపకత కేంద్రాలు, పరిశ్రమలతో ఉన్న సంబంధాల ద్వారా పరిశోధనలను ఉపయోగకరమైన ఉత్పత్తులుగా మార్చడం, మేధో సంపత్తి సృష్టి, మార్కెట్ అవకాశాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లోనూ స్టార్టప్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు.విద్యార్థులు, అధ్యాపకుల ఆలోచనలను ఆచరణీయమైన స్టార్టప్‌లుగా తీర్చిదిద్దేందుకు సంస్థాగత మద్దతు అవసరమని ఐఐటీ బీహెచ్‌యూ డైరెక్టర్ ప్రొఫెసర్ అమిత్ పాత్ర అన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వివిధ వనరుల నుంచి నిధులు అందేలా అనుసంధానం చేయాలని పేర్కొన్నారు.సదస్సులో ఆరోగ్యం, సమ్మిళిత సేవలు, ప్రజల శ్రేయస్సులో ఏఐ పాత్రపై, పరిశోధనలను విస్తృతంగా అమలు చేయగల వైద్య--సహాయక పరిష్కారాలుగా మార్చడంపై రెండు చర్చాగోష్ఠులు నిర్వహించారు. ప్రభుత్వ ప్రతినిధులు, విద్యావేత్తలు, వైద్య నిపుణులు, స్టార్టప్ వ్యవస్థాపకులు పాల్గొని అభిప్రాయాలు పంచుకున్నారు.కార్యక్రమంలో సీఐఐఈ బాధ్యులు ప్రొఫెసర్ మనోజ్ కుమార్ మేశ్రామ్, ఉత్తరప్రదేశ్ స్టార్టప్ మిషన్ సీఈఓ సుమిత్ మహాజన్, బీహెచ్‌యూ వైద్య విజ్ఞాన సంస్థ ఆంకాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ మల్లికా తివారీ తదితరులు పాల్గొన్నారు. ఎస్‌టీపీఐ లక్నో అదనపు డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ ద్వివేది వందన సమర్పణ చేశారు.

# ప్రాంతీయ రవాణాలో నమో భారత్ కొత్త అధ్యాయం

**మూడేళ్ల సేవలకు గుర్తుగా 'నమో భారత్ దివస్'**
**వేడుకలు.. 4.5 కోట్లకు పైగా ప్రయాణాలు**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (ట్రైనెట్ న్యూస్):**

నమో భారత్ రైలు సేవలు మూడేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జాతీయ రాజధాని ప్రాంత రవాణా సంస్థ (ఎన్‌సీఆర్‌టీసీ) అక్టోబర్ 17న న్యూఢిల్లీలో 'నమో భారత్ దివస్--2026' వేడుకలను నిర్వహించింది. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాలు, విద్యుత్ శాఖల మంత్రి మనోహర్‌లాల్, కేంద్ర సహాయ మంత్రి తోఖన్ సాహు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మనోహర్‌లాల్ మాట్లాడుతూ.. ఆధునిక, సురక్షితమైన రవాణాపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నమో భారత్ ఆదరణ నిదర్శనమన్నారు. 82 కిలోమీటర్ల ఢిల్లీ--ఘజియాబాద్--మీరట్ కారిడార్‌లో ఇప్పటివరకు 4.5 కోట్లకు పైగా ప్రయాణాలు నమోదయ్యాయని తెలిపారు. మెరుగైన రవాణా నగరాల మధ్య దూరాన్ని తగ్గించడంతోపాటు ప్రజలకు ఉపాధి, విద్య, వ్యాపార అవకాశాలను చేరువ చేస్తుందని పేర్కొన్నారు.సాహిబాబాద్--దుహాయ్ డిపో మధ్య 17 కిలోమీటర్ల ప్రాధాన్య విభాగాన్ని ప్రధాని నరేంద్ర మోదీ 2023




అక్టోబర్ 20న ప్రారంభించడంతో నమో భారత్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అనంతరం దశలవారీగా విస్తరించిన మొత్తం 82 కిలోమీటర్ల కారిడార్‌ను, మీరట్ మెట్రోతో కలిపి 2026 ఫిబ్రవరి 22న ప్రధాని జాతికి అంకితం చేశారు.ప్రస్తుతం రోజూ 1.10 లక్షల మందికి పైగా ప్రయాణికులు నమో భారత్ సేవలను వినియోగిస్తున్నారు. ఇటీవల ఒక్కరోజులోనే సుమారు 1.68 లక్షల మంది ప్రయాణించి అత్యధిక రద్దీ రికార్డు నమోదైంది. వేగవంతమైన, తరచుగా అందుబాటులో ఉండే సేవలతో కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆర్థిక కేంద్రాలకు ప్రయాణం సులభమవుతోందని ఎన్‌సీఆర్‌టీసీ తెలిపింది.పర్యావరణ పరిరక్షణ, ప్రాజెక్టు ఆర్థిక స్థిరత్వం కోసం 'సోలార్ ఆన్ ట్రాక్', సొంత అవసరాలకు 110 మెగావాట్ల సౌర విద్యుత్ కేంద్రం అభివృద్ధి వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించింది. వివిధ రవాణా వ్యవస్థల అనుసంధానం, స్టేషన్లకు చేరుకునేందుకు, అక్కడి నుంచి గమ్యస్థానాలకు వెళ్లేందుకు సౌకర్యాల మెరుగుదలపై దృష్టి సారించినట్లు పేర్కొంది.ఢిల్లీ--పానిపట్--కర్నాల్, ఢిల్లీ--గురుగ్రామ్--బెహ్రోర్ కారిడార్లకు త్వరలో అనుమతులు లభించే అవకాశముందని తెలిపింది. ఘజియాబాద్--జేవర్, నోయిడా--ఫరీదాబాద్--గురుగ్రామ్ కారిడార్లు సమగ్ర ప్రాజెక్టు నివేదికల దశలో ఉన్నాయని వెల్లడించింది.సురక్షితమైన, విశ్వసనీయమైన, పర్యావరణహిత ప్రాంతీయ రవాణా వ్యవస్థ నిర్మాణంలో గణనీయమైన పురోగతి సాధించామని ఎన్‌సీఆర్‌టీసీ ఎండీ శలభ్ గోయల్ అన్నారు. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు వార్షిక పురస్కారాలు అందజేశారు. సంగీత, నృత్య ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# హిమాలయ ప్రాంతాల్లో ట్రౌట్ సాగుతో ఉపాధికి ఊతం

**మున్సూరీలో మత్స్య రైతులతో కేంద్ర కార్యదర్శి అభిలాక్ష్ లిఖి ముఖాముఖి**
**శీతల జల మత్స్యరంగానికి పీఎంఎంఎస్‌వై కింద రూ.2,299 కోట్లకుపైగా పెట్టుబడులు**

**మున్సూరీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**

హిమాలయ ప్రాంతాల్లో శీతల జల మత్స్యసాగు రైతుల ఆదాయాన్ని పెంచడంతోపాటు సరిహద్దు గ్రామాల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోందని కేంద్ర మత్స్యశాఖ కార్యదర్శి డాక్టర్ అభిలాక్ష్ లిఖి పేర్కొన్నారు. ఉత్తరాఖండ్‌లోని పిథోరాగఢ్ జిల్లా మున్సూరీలో ఆదివారం పర్యటించిన ఆయన శీతల జల మత్స్య క్లస్టర్ అభివృద్ధి పనులను సమీక్షించారు. నమ్జులా ట్రౌట్ ఫామ్‌లో జోహార్ మత్స్య సహకార సంఘం రైతులతో సమావేశమై వారి అనుభవాలు, సాగు పరిస్థితులను తెలుసుకున్నారు.

గోరీగంగా పరివాహక ప్రాంతంలోని హిమానీనద ప్రవాహాలు, అనుకూల నీటి ఉష్ణోగ్రతలు రెయిన్‌బో ట్రౌట్ చేపల పెంపకానికి అనువుగా ఉన్నాయని లిఖి తెలిపారు. స్థానిక సహకార సంఘాల చొరవతో జీవనాధార స్థాయిలో ఉన్న మత్స్యసాగు వాణిజ్య కార్యకలాపంగా అభివృద్ధి చెందుతోందని అభినందించారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం గుర్తించిన 34 మత్స్య క్లస్టర్లలో పిథోరాగఢ్‌కు శీతల జల మత్స్య క్లస్టర్‌గా స్థానం కల్పించినట్లు వివరించారు.

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద శీతల జల ప్రాంతాల్లో రూ.2,299 కోట్లకుపైగా పెట్టుబడులతో మౌలిక వసతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్, లడఖ్, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో 5,600కుపైగా చేపల పెంపక ప్రవాహ తొట్టెలు, 54 హ్యాచరీలు, 293 శీతల గిడ్డంగులు, 260 చేపల మేత తయారీ యూనిట్లకు అనుమతులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. గత దశాబ్దంలో ట్రౌట్ ఉత్పత్తి ఆరు రెట్లు పెరిగి ఏటా దాదాపు ఐదు వేల మెట్రిక్ టన్నులకు చేరిందన్నారు.

ఉత్తరాఖండ్‌లో రూ.317 కోట్ల విలువైన మత్స్య ప్రాజెక్టులకు అనుమతులు లభించాయని తెలిపారు. వీటిలో ఆధునిక చేపల మార్కెట్లు, చేపల దిగుమతి కేంద్రాలు, సితార్‌గంజ్‌లో సమీకృత ఆక్వాపార్క్ ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.170 కోట్లతో చేపట్టిన 'ట్రౌట్ ప్రోత్సాహన్ యోజన' ద్వారా 2028--29 నాటికి 1,500 పెంపక తొట్టెలు, 100 చిన్న హ్యాచరీలు, 600 శీతల నిల్వ సదుపాయాల ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.

ఈ ఏడాది జూన్‌లో ఉత్తరాఖండ్ నుంచి తొలిసారిగా నేపాల్‌కు ట్రౌట్ చేపల ఎగుమతి జరగడం కీలక విజయమని లిఖి ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఇండో--టిబెటన్ బోర్డర్ పోలీస్ మధ్య ఒప్పందం ద్వారా ట్రౌట్ చేపల సరఫరా



జరుగుతోందని, ఇటువంటి మార్కెట్ అనుసంధానాలు రైతులకు భరోసానిస్తాయని అన్నారు.

మున్సూరీలో రెయిన్‌బో ట్రౌట్ సాగును పరిచయం చేయడంతోపాటు చేపపిల్లల ఉత్పత్తి, వ్యాధుల నియంత్రణ, రైతుల శిక్షణలో భీమ్‌తాల్‌లోని ఐసీఏఆర్ శీతల జల మత్స్య పరిశోధనా సంస్థ అందిస్తున్న సేవలను అభినందించారు. శీతల జల మత్స్యసాగు ద్వారా ఉపాధి వైవిధ్యం, పోషకాహార భద్రత, పర్యావరణ పర్యాటకానికి ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. మహసీర్ వంటి అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న చేపల సంరక్షణతోపాటు సరిహద్దు గ్రామాల ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయడంపైనా దృష్టి సారించాలని సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో అక్కాతమ్ముడు మృతి

**హయత్ నగర్ లో స్కూటీని ఢీకొట్టిన కారు**
**ఇద్దరు మృతి, చిన్నారికి తీవ్ర గాయాలు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ , అక్టోబర్ 18:**

దసరా వేళా పెద్ద అంబర్ పేట కు చెందిన ఒక కుటుంబంలో రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సమీపంలో స్కూటీని కారు వెనుక నుంచి ఢీకొనడంతో స్కూటీపై వెళ్తున్న అక్క, తమ్ముడు అక్కడికక్కడే మృతిచెందగా మూడు సంవత్సరాల చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. హయత్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ గ్రామానికి చెందిన జంగయ్య అంబర్ పేట్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్నారు. ఈయనకు నలుగురు కుమార్తెలు. పెద్ద కుమార్తె రేఖ, రెండో కుమార్తె మనిషా, మూడో కూతురు అనుష, నాలుగో కూతురు శిరీష ఉన్నారు. మృతురాలి తండ్రి జంగయ్య సోదరుడి కుమారుడు ఎడుల్ల నవీన్ (25) జంగయ్య వద్దనే ఉంటున్నారు. జంగయ్య పెద్ద కుమార్తె బైండ్ల రేఖను శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం చేశాడు. వీరికి ఒక కుమార్తె సర్విత ఉన్నారు. కాగా దసరా పండుగ సందర్భంగా అక్కను ఇంటికి తీసుకుని రావడానికి నవీన్ స్కూటీ(టీజీ 07జే 2690)పై సుల్తాన్ పల్లి గ్రామానికి వెళ్లి అక్క రేఖ, కొడలు సర్విత‌ను తీసుకుని పెద్ద అంబర్ పేటకు వస్తున్నారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మహేంద్ర థార్ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నవీన్(25), రేఖ(30) అక్కడికక్కడే మృతి చెందగా, చిన్నారి సర్విత‌కు తీవ్ర గాయాలయ్యాయి. హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.






# సలాలా నుంచి బయలుదేరిన ఐఎన్ఎస్ సుదర్శిని

**'లోకయాన్--2026'లో కొనసాగుతున్న సముద్రయానం**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (ట్రైనెట్ న్యూస్):**

భారత నౌకాదళానికి చెందిన మూడు తెరచాప స్తంభాల శిక్షణ నౌక ఐఎన్ఎస్ సుదర్శిని ఒమన్‌లోని సలాలా నౌకాశ్రయం నుంచి బయలుదేరింది. అక్టోబర్ 14 నుంచి 17 వరకు అక్కడ పర్యటించిన ఈ నౌక, చారిత్రాత్మక 'లోకయాన్--2026' సముద్రయాత్రను కొనసాగిస్తోంది.సలాలా పర్యటనలో భారత నౌకాదళం, రాయల్ నేవీ ఆఫ్ ఒమన్ సిబ్బంది మధ్య వృత్తిపరమైన పరస్పర చర్చలు, క్రీడా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలు ఇరు దేశాల నౌకాదళాల మధ్య స్నేహబంధాన్ని, ప్రజల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేశాయి.పదో నెలలోకి ప్రవేశించిన లోకయాన్--2026 యాత్ర భారత సముద్ర వారసత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. నౌకాదళ శిక్షణార్థుల్లో నౌకాయాన నైపుణ్యాలు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఈ యాత్ర దోహదపడుతోంది.అంతర్జాతీయ జలాల్లో ప్రయాణిస్తూ భారతదేశ సౌహార్ద రాయబారిగా ఐఎన్ఎస్ సుదర్శిని సముద్ర భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తోంది. 'వసుధైవ కుటుంబకం' స్ఫూర్తిని చాటుతూ, వివిధ ప్రాంతాల భద్రత, అభివృద్ధికి పరస్పర సహకారాన్ని పెంపొందించే 'మహాసాగర్' దార్శనికతను ముందుకు తీసుకెళ్తోంది.



## పండుగల వేళ నీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండాలి: జలమండలి ఎండీ అశోక్ రెడ్డి




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**

నగరంలో పండుగల నేపథ్యంలో నగరంలో తాగునీటి సరఫరా.. సీవరేజ్ నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. జలమండలి ఉన్నతాధికారులతో నిర్వహించిన జూమ్ సమీక్షలో పలు కీలక సూచనలు చేశారు.. ప్రధాన రహదారులు, ఉత్సవ ప్రాంతాల్లో సీవరేజ్ ఓవర్‌ఫ్లోలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయాలు, ట్రాన్స్‌మిషన్ పైప్‌లైన్ లీకేజీల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అత్యవసర మరమ్మతులను వేగంగా పూర్తి చేయడంతో పాటు క్షేత్రస్థాయి సిబ్బందితో ప్రతిరోజూ సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. మంజీరా--సింగూరు నీటి లభ్యతపై అప్రమత్తంగా ఉంటూ ప్రత్యామ్నాయ నీటి సరఫరా ప్రణాళికలను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

## ఎస్‌సీఓ సమావేశానికి భారత్ తరఫున రాజ్‌నాథ్ సింగ్

**ఈ నెల 19, 20 తేదీల్లో తజికిస్థాన్‌లో సమావేశం**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**

షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) ప్రభుత్వాధినేతల మండలి 25వ సమావేశంలో భారత్‌కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ నెల 19, 20 తేదీల్లో తజికిస్థాన్ రాజధాని దుషాంబేలో జరగనున్న సమావేశానికి హాజరయ్యేందుకు ఆయన ఆ దేశంలో పర్యటించనున్నారు.సభ్యదేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక వ్యవహారాలు, పెట్టుబడులు, అనుసంధానం, ఆవిష్కరణలు, సాంస్కృతిక--మానవతా రంగాల్లో బహుపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయడంపై సమావేశంలో చర్చించనున్నారు. కొనసాగుతున్న సహకార కార్యక్రమాల పురోగతిని సమీక్షించడంతోపాటు సంస్థ ఆర్థిక, సంస్థాగత నిర్వహణకు సంబంధించిన నిర్ణయాలను పరిశీలించనున్నారు.ఎస్‌సీఓ పరిధిలోని వివిధ వేదికల్లో భారత్ చురుగ్గా పాల్గొంటోంది. స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు, ప్రజల మధ్య పరస్పర సంబంధాల ద్వారా ప్రాంతీయ సహకారానికి తోడ్పడుతోంది. పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సభ్యదేశాలతో అభిప్రాయాలు పంచుకునే అవకాశాన్ని ఈ సమావేశం కల్పించనుంది.గత ప్రభుత్వాధినేతల మండలి సమావేశం 2025 నవంబర్ 18న రష్యా రాజధాని మాస్కోలో జరిగింది. ఆ సమావేశంలో భారత్ తరఫున విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 429 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ అనుమతి ఇచ్చింది. తొలి విడతలో ప్రత్యక్ష నియామకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉస్మానియా యూనివర్సిటీలో అత్యధికంగా 252 పోస్టులను భర్తీచేయనుంది.అలాగే, కాకతీయ, శాతవాహన యూనివర్సిటీల్లో చెరో 49 పోస్టులు, పాలమూరు యూనివర్సిటీలో 45 పోస్టులు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీల్లో చెరో 16 పోస్టులు, తెలంగాణ యూనివర్సిటీలో రెండు పోస్టులను భర్తీ చేయనుంది. ఈ నియామక ప్రకటనల జారీకి తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.

## ఒకరికి కోత.. మరొకరికి పెంపు.. ఇదేం వివక్ష?

**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**



నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల జీతాలు తగ్గిస్తూ ప్రభుత్వం జీవో 1195 తీసుకురావడం అన్యాయమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఎన్హెచ్ఎం ఉద్యోగుల జేఏసీ నాయకులతో కలిసి ఇవాళ బంజారా హిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 వేల మంది ఎన్హెచ్ఎం ఉద్యోగులు ఉండగా, వారిలో కొంతమంది వేతనాలను రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు తగ్గించారని కవిత తెలిపారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, ద్రవ్యోల్బణం నానాటికీ అధికమవుతోందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగుల జీతాలు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. కొందరు ఉద్యోగుల వేతనాలను తగ్గించి, మరికొంద రి జీతాలను పెంచడం ఏమిటని నిలదీశారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం ఇంత వివక్ష ఎందుకు చూపుతోందని ప్రశ్నించారు. ఎన్హెచ్ఎం ఉద్యోగుల వేతనాల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం వారికి సమయానికి జీతాలు చెల్లించ డం లేదని ఆరోపించారు. ఉద్యోగుల శ్రమను దోచుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించాలని కవిత డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఏటా 5 శాతం వేతనాలు పెంచాలని కేంద్ర నిబంధనల్లో ఉన్నప్పటికీ, జీతాలు
తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్హెచ్ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి న్యాయం చేయడం లేదని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



సోమవారం అక్టోబర్ 19, 2026
www.trinetnews.com

# ట్యాంక్‌బండ్‌పై అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు













**700 మంది కళాకారులతో 30 కళారూపాల ప్రదర్శన**
**నీటి పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత**
**గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ,**
**హాజరైన మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, సినీ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల సందడి**
**త్వరలో 'ప్రభాత భేరి' కార్యక్రమం**
**-మంత్రి జూపల్లి కృష్ణారావు**

**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళారూపాల వైభవాన్ని చాటుతూ హుస్సేన్‌సాగర్ తీరంలోని ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ సంబరాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన మహా బతుకమ్మ ర్యాలీతో ట్యాంక్‌బండ్ పరిసరాలు పూలవనాన్ని తలపించాయి. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను చేతబూని మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మానవ సంబంధాలకు, గ్రామీణ సమైక్య జీవన విధానానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు నగరంలో పండుగ వాతావరణాన్ని నింపాయి.

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా , ఆయన సతీమణి జానకి శుక్లా , రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రముఖ సినీ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న తదితరులు హాజరయ్యారు. వివిధ దేశాల దౌత్య ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, కవులు, రచయితలు, కళాకారులు వేడుకల్లో పాల్గొన్నారు. సుమారు 700 మంది కళాకారులు 30 రకాల కళారూపాలను ప్రదర్శించి తెలంగాణ జానపద కళల గొప్పతనాన్ని చాటిచెప్పారు.

బతుకమ్మ పండుగ స్ఫూర్తితో ప్రకృతి, జలవనరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
-గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

నీటి వృథాను అరికట్టి, జలవనరులను సంరక్షించుకోవడాన్ని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి, మహిళా శక్తికి, ప్రకృతి పట్ల ప్రజలకున్న ఆరాధనా భావానికి ప్రతీక అనిపేర్కొన్నారు. ఎల్‌నినో వంటి వాతావరణ పరిణామాల నేపథ్యంలో ప్రకృతి పరిరక్షణ ఆవశ్యకత మరింత పెరిగిందని గవర్నర్ తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదవడం భవిష్యత్తులో నీటి సంక్షోభంపై హెచ్చరికగా భావించాలన్నారు. నీటి ఎద్దడి తీవ్రమయ్యే వరకు వేచి చూడకుండా ఇప్పటి నుంచే నీటి పొదుపును అలవాటు చేసుకోవాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం, చెరువులను పరిరక్షించడం, భూగర్భ జలాలను పెంపొందించడం వంటి చర్యలకు ప్రాధాన్యమివ్వాలని పిలుపునిచ్చారు. జల సంరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి కర్తవ్యమని స్పష్టం చేశారు.

ప్రస్తుత నీటి లభ్యతకు అనుగుణంగా వ్యవసాయంలో మార్పులు చేసుకోవాలని గవర్నర్ రైతులకు సూచించారు. అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా స్థానిక వాతావరణానికి అనుకూలమైన, తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించాలని కోరారు.

బతుకమ్మ పండుగ స్ఫూర్తితో ప్రకృతి, జలవనరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, భావితరాలకు సురక్షితమైన, సుభిక్షమైన భవిష్యత్తును అందించేందుకు సమష్టిగా ముందుకు రావాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ బతుకమ్మ, నవరాత్రి, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ గౌరీ అనుగ్రహంతో రాష్ట్రంలోని ప్రతి ఇంటా సుఖశాంతులు, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ
-మంత్రి సీతక్క

బతుకమ్మ పండుగ మహిళల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఎన్ని కష్టాలు, కరువు పరిస్థితులు ఎదురైనా తెలంగాణ మహిళలు మొక్కవోని ధైర్యంతో తమ సంప్రదాయాలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి ఆడబిడ్డ గౌరమ్మలా గౌరవించబడాలని ఆకాంక్షించారు. కుటుంబాల్లోనే కాకుండా మహిళలు పనిచేసే ప్రతి చోటా వారికి తగిన గౌరవం, ఆదరణ లభించాలని అన్నారు.

బతుకమ్మ పండుగ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేస్తూ, దూరమైన బంధుమిత్రులను కలిపే వేడుకగా నిలుస్తుందని సీతక్క పేర్కొన్నారు. పుట్టింటికి, అత్తింటికి మధ్య అనుబంధాలను బలోపేతం చేసే ఈ పండుగ గ్రామీణ సమైక్య జీవన విధానానికి సజీవ సాక్ష్యమన్నారు. ప్రకృతి, పూలు, చెరువులు, పంటలతో ముడిపడిన బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని వివరించారు. తెలంగాణ సంస్కృతిని పట్టణాలు, పల్లెల్లో సమానంగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీ

జానపద కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి
-మంత్రి జూపల్లి కృష్ణారావు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళారూపాలకు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. బతుకమ్మ తెలంగాణ రాష్ట్ర పండుగ అని, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని మంత్రి అన్నారు. రంగురంగుల పూలను పేర్చి ప్రకృతిని పూజించే ఈ పండుగ కులమతాలకు అతీతంగా ప్రజలందరినీ ఒకచోట చేర్చి ఐక్యతను చాటుతుందని పేర్కొన్నారు. బతుకమ్మ పాటలు, ఆటలు, పూల అలంకరణలు, జానపద కళారూపాలు తెలంగాణ సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబిస్తాయని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తోందన్నారు. తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. తరతరాలుగా వస్తున్న సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించడం ప్రభుత్వంతోపాటు సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.

తెలంగాణ జానపద గేయాలు ప్రస్తుతం సోషల్ మీడియా రీల్స్ నుంచి సినిమా పాటల వరకు విశేష ప్రజాదరణ పొందుతున్నాయని జూపల్లి కృష్ణారావు అన్నారు. ఒకప్పుడు ప్రాంతీయ భాషల్లోని పాటలకు పరిమితమైన ఆదరణ ఉండేదని, ప్రస్తుతం తెలంగాణ జానపద గేయాలు దేశవ్యాప్తంగా ప్రజలను ఆకట్టుకుంటున్నాయని పేర్కొన్నారు. గద్దర్, సుద్దాల అశోక్ తేజ వంటి ప్రముఖుల నుంచి నేటి గాయకులు, గేయ రచయితల వరకు అనేక మంది కళాకారులు తెలంగాణ భాష, యాస, సంస్కృతిని ప్రజల్లోకి తీసుకెళు _న్నారని అభినందించారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ కవులు, రచయితలు, గాయకులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. కళాకారులను గౌరవించడం అంటే మన సంస్కృతిని గౌరవించడమేనని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ కళారూపాలకు మరింత ప్రాచుర్యం కల్పించడంతోపాటు, కళాకారులను ప్రోత్సహించి వారి ప్రతిభను భావితరాలకు పరిచయం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మన భాష, యాస, పల్లె జీవనశైలి, జానపద సంపదను ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.

త్వరలో 'ప్రభాత భేరి' కార్యక్రమం

సమాజంలో ఆర్థిక క్రమశిక్షణ, ఆలోచనా విధానంలో మార్పు రావాల్సిన అవసరం ఉందని మంత్రి జూపల్లి అన్నారు. సంస్కృతి అంటే కేవలం ఆటపాటలు మాత్రమే కాదని, అది మన జీవన విధానానికి, ఆలోచనా విధానానికి ప్రతిబింబమని వివరించారు. ప్రతి కుటుంబంలో సంతోషం శాశ్వతంగా ఉండాలంటే ఆర్థిక విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అవసరం ఉన్నా లేకున్నా అనవసర ఖర్చులు చేయడం, గొప్పలకు పోయి అప్పులు చేయడం వల్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంటున్నాయని పేర్కొన్నారు. విద్య, వైద్యం వంటి ముఖ్యమైన అంశాలకు ప్రాధాన్యమిస్తూ, అవసరాలకు అనుగుణంగా ఖర్చులు చేయాలని సూచించారు.

ప్రతి ఆడబిడ్డ ముఖంలో పండుగ రోజు కనిపించే సంతోషం ఏడాది పొడవునా ఉండాలంటే సమాజంలో ఆలోచనా విధానంలో మార్పు రావాలని అభిప్రాయపడ్డారు.

ఈ లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో త్వరలో 'ప్రభాత భేరి' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, కళాకారులు, సినీ ప్రముఖులు భాగస్వాములై తమ సహకారం అందించాలని కోరారు. సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతలను ప్రభుత్వాలు మాత్రమే పూర్తిగా నియంత్రించలేవని, ప్రజలందరూ సమష్టిగా కృషి చేయాలని అన్నారు. లఘుచిత్రాలు, జానపద కళారూపాలు, పాటలు, నాటకాల ద్వారా సామాజిక సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించవచ్చని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లోనే కాకుండా పర్యాటక ప్రాంతాల్లోనూ స్థానిక కళాకారులతో ప్రదర్శనలు నిర్వహిస్తే వారికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు.

కళాకారుల ప్రతిభను సమాజానికి ఉపయోగపడేలా వినియోగించుకోవడంతోపాటు, వారి జీవనోపాధికి తోడ్పడే కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు.

700 మంది కళాకారులతో 30 కళారూపాల ప్రదర్శన

తెలంగాణ జానపద వైభవాన్ని చాటిన కళాకారులు

సద్దుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా సుమారు 700 మంది కళాకారులు 30 రకాల కళారూపాలను ప్రదర్శించారు. తెలంగాణ గ్రామీణ జీవనశైలి, జానపద సంప్రదాయాలు, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సంప్రదాయ నృత్యాలు, జానపద గేయాలు, కళాకారుల ప్రదర్శనలతో ట్యాంక్‌బండ్ పరిసరాలు సందడిగా మారాయి.

సుమారు 700 బతుకమ్మలతో హుస్సేన్‌సాగర్ తీరంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువతులు, చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ ఆడుతూ, పాటలు పాడుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# పోలవరం వద్ద గోదావరి జలాల రంగులో మార్పు

**వరద సమయంలో రాగి వర్ణం.. ప్రస్తుతం నీలి రంగులో నీరు**

**పోలవరం, ట్రైనెట్ న్యూస్,**

అక్టోబరు 18: పోలవరం వద్ద గోదావరి నదీజలాల రంగు మారింది. వర్షాకాలంలో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన వరదతో రాగి వర్ణంలో కనిపించిన జలాలు.. ప్రస్తుతం వరద ఉద్ధృతి తగ్గడంతో నీలి రంగులోకి మారాయి. జూలై నుంచి అక్టోబరు మొదటి వారం వరకు ఎరుపు, గోధుమ ఛాయల్లో కనిపించిన నీరు.. అక్టోబరు మధ్య నాటికి నీలి రంగులో దర్శనమిస్తోంది.. జూలై నుంచి అక్టోబరు మొదటి వారం వరకు నదిలో ఎరుపు, గోధుమ ఛాయలు కనిపించగా.. అక్టోబరు మధ్య నాటికి నీటి రంగులో స్పష్టమైన మార్పు చోటుచేసుకుంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో గోదావరిలో వరద ప్రవాహం పెరిగింది. కొండలు, వాగుల నుంచి వచ్చిన నీటితో పాటు మట్టి, ఇసుక రేణువులు నదిలోకి చేరాయి. దీంతో పోలవరం వద్ద జలాలు రాగి రంగులో కనిపించాయి. వర్షాలు తగ్గి వరద ఉద్ధృతి సద్దుమణగడంతో నదిలోకి మట్టి చేరడం తగ్గింది. నీటిలో తేలియాడే మట్టి కణాలు నదీగర్భంలో అవక్షేపాలుగా పేరుకుపోవడంతో జలాలు నీలి రంగులోకి మారాయి.

**తగ్గిన వరద ఉద్ధృతి**

అక్టోబరు మధ్య నాటికి గోదావరిలో వరద ప్రవాహం తగ్గింది. ప్రస్తుతం నీటిలో మట్టి కణాల పరిమాణం తగ్గడంతో నదీజలాలు



స్పష్టంగా కనిపిస్తున్నాయి. శీలేరు నుంచి గోదావరిలోకి చేరుతున్న నీరు కూడా నీలి రంగులో ఉండటంతో పోలవరం వద్ద ఈ మార్పు కనిపిస్తోంది.వర్షాకాలంలో వరద నీటితో నిండుగా కనిపించిన గోదావరి.. ప్రస్తుతం సాధారణ ప్రవాహ పరిస్థితుల్లో కొనసాగుతోంది. పోలవరం స్పిల్‌వే వద్ద నదీజలాల రంగులో వచ్చిన మార్పు కాలానుగుణంగా మారుతున్న ప్రవాహ పరిస్థితులను ప్రతిబింబిస్తోంది.

# పౌల్ట్రీ ముడిసరుకుల ధరల నియంత్రణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి: బండ్ల గణేష్ విజ్ఞప్తి

**మొక్కజొన్నలు, సోయాబీన్, డీఓసీ నిల్వలపై పర్యవేక్షణ చేపట్టాలి -- పౌల్ట్రీ రైతులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రికి వినతి**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**



తెలంగాణ రాష్ట్రంలో పౌల్ట్రీ పరిశ్రమకు అవసరమైన మొక్కజొన్నలు, సోయాబీన్, డీఓసీ తదితర ముడిసరుకులను కొంతమంది స్టాకిస్టులు గోడౌన్లలో నిల్వ ఉంచి, కృత్రిమ కొరత సృష్టించడం ద్వారా ధరలు పెంచే పరిస్థితులు తలెత్తకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రముఖ సినీ నిర్మాత, పౌల్ట్రీ రంగంతో అనుబంధం ఉన్న బండ్ల గణేష్ విజ్ఞప్తి చేశారు.

పౌల్ట్రీ రైతులకు అవసరమైన ముడిసరుకులు సకాలంలో, న్యాయమైన ధరలకు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆయన కోరారు. గోడౌన్లలో నిల్వ ఉన్న ముడిసరుకుల వివరాలను పరిశీలించి, కృత్రిమ కొరతకు తావులేకుండా సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. ఇప్పటికే అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పౌల్ట్రీ రైతులపై ముడిసరుకుల ధరల పెరుగుదలతో అదనపు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నిల్వల పేరుతో ధరలు పెంచే పరిస్థితులను నివారించి, రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

పౌల్ట్రీ పరిశ్రమ అనేక మంది రైతులు, కార్మికులు, అనుబంధ రంగాలపై ఆధారపడి ఉందని, ముడిసరుకుల సరఫరాలో సమస్యలు తలెత్తితే మొత్తం పరిశ్రమపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రభుత్వం ఈ అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకుని, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని, పౌల్ట్రీ రైతులకు అవసరమైన ముడిసరుకులు అందుబాటు ధరల్లో లభించేలా చర్యలు తీసుకోవాలని బండ్ల గణేష్ వినమ్రంగా కోరారు. పౌల్ట్రీ పరిశ్రమను, రైతుల జీవనోపాధిని కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పౌల్ట్రీ రైతుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ, ముడిసరుకుల ధరల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ పౌల్ట్రీ రైతుల తరఫున బండ్ల గణేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



సోమవారం అక్టోబర్ 19, 2026
www.trinetnews.com

# సూర్యప్రభ వాహనసేవలో జాతీయ, అంతర్జాతీయ కళారూపాల వైభవం









**దేశవిదేశాల కళారూపాలతో తిరుమాడ వీధుల్లో భక్తిభావం**
**14 కళాబృందాలు.. 411 మంది కళాకారులతో అపురూప సాంస్కృతిక ప్రదర్శనలు**
**ఉత్తమ ప్రదర్శనలిచ్చిన 5 కళాబృందాలకు టీటీడీ ఈవో సత్కారం**

**తిరుమల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం నిర్వహించిన సూర్యప్రభ వాహనసేవలో జాతీయ, అంతర్జాతీయ కళాకారులు తమ అద్భుత ప్రదర్శనలతో భక్తులను అలరించారు. వివిధ రాష్ట్రాలు, విదేశాల నుంచి విచ్చేసిన కళాకారులు సంప్రదాయ నృత్యాలు, జానపద కళారూపాలను ప్రదర్శించడంతో తిరుమాడ వీధులు భక్తిరసంతో, సాంస్కృతిక వైభవంతో శోభిల్లాయి.

**దేశవిదేశాల కళారూపాలతో భక్తిభావం**

పుదుచ్చేరి కళాకారుల కరగట్టం, పంజాబ్ కళాకారుల భాంగ్రా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల కళాకారులు భరతనాట్యంతో అలరించారు. ఖతర్‌కు చెందిన శ్రీమతి సుచిత్ర పూవంచలిల్ బృందం భరతనాట్యం, దుబాయ్‌కు చెందిన శ్రీమతి ప్రీతి బృందం కూచిపూడి నృత్యంతో భక్తులను ఆకట్టుకున్నాయి.

తెలంగాణ లంబాడీ నృత్యం, కర్ణాటక గజేంద్రమోక్షం నృత్యరూపకం, సిక్కిం మరుణి నృత్యం, మధ్యప్రదేశ్ కథక్, పంజాబ్ భాంగ్రా ప్రదర్శనలు భారతీయ కళా సంప్రదాయాల వైవిధ్యాన్ని చాటిచెప్పాయి.

**ఉత్తమ ప్రదర్శనలిచ్చిన కళాబృందాలకు ఈవో సత్కారం**

సూర్యప్రభ వాహనసేవలో అత్యుత్తమ ప్రదర్శనలు ఇచ్చిన ఐదు కళాబృందాలను టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర అభినందించి సత్కరించారు.

1. పుదుచ్చేరి: ఎన్. సంగీత బృందం -- కరగట్టం.
2. పంజాబ్: హర్దీప్ సింగ్ బెజ్లా బృందం -- భాంగ్రా.
3. తిరుపతి: శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల -- భరతనాట్యం.
4. ఖతర్: సుచిత్ర పూవంచలిల్ బృందం -- భరతనాట్యం.
1. దుబాయ్: ప్రీతి బృందం -- కూచిపూడి.

14 బృందాలు.. 411 మంది కళాకారుల ప్రదర్శనలు

ఈ వాహనసేవలో టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్, శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టులకు చెందిన మొత్తం 14 కళాబృందాల్లోని 411 మంది కళాకారులు పాల్గొన్నారు. విభిన్న ప్రాంతాల కళారూపాలు, భక్తిరసభరిత ప్రదర్శనలతో సూర్యప్రభ వాహనసేవకు విశేష శోభ చేకూరింది. సూర్యప్రభ వాహనంపై విరాజిల్లిన శ్రీ మలయప్పస్వామివారిని దర్శించుకుంటూ కళాప్రదర్శనలను తిలకించిన భక్తులు ఆనందభక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

# అలరించిన 'బాలోత్సవ్' సంగీత, నృత్యోత్సవాలు

**ఆకట్టుకున్న ప్రత్యక్ష వాద్యసంగీత ప్రదర్శన**

**హైదరాబాద్, అక్టోబర్ 18 (ట్రైనెట్ న్యూస్):**

సంస్కార భారతి, సంచాలన స్కూల్ ఆఫ్ డాన్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'బాలోత్సవ్' జాతీయ సంగీత, నృత్యోత్సవం కళ్యాణ్ యాంఫీ థియేటర్‌లో కళావైభవంగా సాగింది. సంగీత, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.ముఖ్యఅతిథిగా హాజరైన విశ్రాంత బ్యాంకు మేనేజర్ కొమరశెట్టి నరసింహారావు, శ్రీధన్వి కళానిలయం వ్యవస్థాపకురాలు అరుణ స్వరూప్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతినెలా 'బాలోత్సవ్' పేరిట సంగీత, నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తూ కళలను, కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన లైవ్ ఆర్కెస్ట్రా ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంగీతం, లయ, మాధుర్యం మేళవించిన ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. నట్టువాంగంలో కుమారి సంచలనా కృష్ణ, గాత్రంలో సాయి మానస, మృదంగంపై హరికృష్ణ, వయోలిన్‌పై సాయి కొలంక సహకారం అందించారు.సంచాలన స్కూల్ ఆఫ్ డాన్స్ సలహాదారు లయన్ డాక్టర్ సింగిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంస్కార భారతి తెలంగాణ ప్రాంత్ ఉపాధ్యక్షురాలు పద్మ కల్యాణ్, బోయిన్‌పల్లి అధ్యక్షురాలు శ్రీవల్లి శర్మ పాల్గొన్నారు.



# మహాలక్ష్మి పథకం, పండుగ బస్సుల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేవు : టీజీఎస్ ఆర్టీసీ

**మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణలపై టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం స్పష్టత**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**

మాజీ మంత్రి , బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సోషల్ మీడియా వేదికగా టీజీఎస్ ఆర్టీసీ నిర్వహణపై చేసిన ఆరోపణలకు యాజమాన్యం స్పష్టత ఇచ్చింది. పండుగల సమయంలో బస్సు టికెట్ల ధరల పెంపు, ప్రత్యేక బస్సుల రద్దుకు సంబంధించి హరీష్ రావు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని సంస్థ స్పష్టం చేస్తోంది. పండుగల సమయాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా టికెట్ ధరల నియంత్రణ, నిర్ణయాలు 2003వ సంవత్సరానికి చెందిన జీవో ఆధారంగా నిబంధనల ప్రకారం జరుగుతున్నాయని సంస్థ తెలిపింది. సంస్థలో ఎలాంటి అదనపు భారం మోపకుండా నిబంధనలకు లోబడే నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వివరించింది. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "మహాలక్ష్మి" ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోందని, ఆడపడుచులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది. అదేవిధంగా, దసరా పండుగ వేళ బస్సు సర్వీసులను తగ్గించలేదని... ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా పండుగవేళ ఊర్లకెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా ఈసారి ప్రత్యేకంగా 7,000 అదనపు బస్సులను ఏర్పాటు చేశామని, ఈ నెల 10వ తేదీ నుండి ఇప్పటివరకు కేటాయించిన అదనపు బస్సుల్లో 97 శాతం సర్వీసులను విజయవంతంగా నడిపించి ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చామని తెలపడం జరిగింది. అదేవిధంగా సంస్థ ఉన్నతాధికారులు నిరంతరం సమీక్షలు చేస్తూ ప్రయాణికులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూస్తున్నారు.

?ప్రజలకు మెరుగైన, నాణ్యమైన రవాణా సేవలు అందించడమే లక్ష్యంగా టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం నిరంతరం శ్రమిస్తోంది

# హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



వేడుకోవాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే ఆందోళన ఉందని, మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసినప్పటికీ వ్యవసాయానికి అవసరమైన సమృద్ధి వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సంతోషంగా జీవించాలని గౌరమ్మను ప్రార్థించాలని సూచించారు. బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ తమ కుటుంబ సభ్యుల శ్రేయస్సును కోరుకునే మహిళలు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాగుండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కూడా ప్రార్థించాలని అన్నారు.రంగురంగుల పూలతో ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. మహిళలు,



**మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి పొన్నం ప్రభాకర్**
**సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని గౌరమ్మను ప్రార్థించాలని మహిళలను కోరిన మంత్రి**

**హుస్నాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**

హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని మహిళలు, ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ సంబరాల్లో భాగస్వాములయ్యారు.


ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

బతుకమ్మ పండుగ సందర్భంగా గౌరమ్మను పూజిస్తూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులందరూ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని అమ్మవారిని ఆడపడుచులు అందరూ కలిసి ఆనందోత్సాహాలతో బతుకమ్మ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అధికారులు, మహిళలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

# 'రామాయణ' అరుదైన ఘనత.. అకాడమీ మ్యూజియంలో ప్రత్యేక ప్రదర్శన

సినీప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'రామాయణ: పార్ట్ 1' విడుదలకు ముందే అరుదైన ఘనత అందుకుంది. దీపావళి సందర్భంగా నవంబరు 5న ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ సినిమాని.. ఈ నెల 27న లాస్ ఏంజెలెస్‌లో ప్రసిద్ధ అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌లోని డేవిడ్ గెఫెన్ థియేటర్లో ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. ఈ వరల్డ్ ప్రీమియర్‌కి ప్రత్యేక ఆహ్వానితులకు మాత్రమే ప్రవేశముంది. హాలీవుడ్ ప్రముఖులు, దర్శకులు, విదేశీ మీడియా ప్రతినిధులు, భారతీయ చిత్రసీమకి చెందిన పలువురు తారలు దీనికి హాజరు కానున్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన అకాడమీ మ్యూజియంలో.. ఆస్కార్ స్థాయి వేడుకల సరసన మన 'రామాయణ' ప్రీమియర్ జరగడం భారతీయ సినిమా చరిత్రలోనే ఓ మైలురాయిగా నిలవనుంది.

భారతీయ పురాణ ఇతిహాసాన్ని ప్రపంచ వేదికపై తీసుకెళ్లేందుకు ఇది దోహదపడనుందని చిత్ర బృందం పేర్కొంది. 945మంది సీటింగ్ సామర్థ్యమున్న ఈ డేవిడ్ గెఫెన్ థియేటర్లో పూర్తి స్థాయి ప్రేక్షకుల సమక్షంలో 3డీలో సినిమాని ప్రదర్శించనున్నారు. దీపావళి సందర్భంగా ఈ ప్రదర్శన జరుగుతుండటంతో భారతీయ సంస్కృతి, పండగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా వేడుకని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగానే రెడ్ కార్పెట్ వేడుకకి వచ్చే అతిథులంతా సంప్రదాయ భారతీయ దుస్తుల్లోనే హాజరు కావాలని కోరారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో ముస్తాబైన ఈ 'రామాయణ'లో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ ప్రధాన పాత్రలు పోషించారు. దీన్ని ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, డీఎన్ఈజీ, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. ఇక ఈ చిత్ర రెండో భాగం 'రామాయణ: పార్ట్ 2' వచ్చే ఏడాది దీపావళికి థియేటర్లలోకి రానుంది.



రణ్‌బీర్ కపూర్

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136